సూర్య
నేటి దినపత్రిక
18వ సంవత్సరం
www.suryaa.com
ఏలూరు జిల్లా, పశ్చిమ గోదావరి జిల్లా
శుక్రవారం,14 మార్చి 2025 8 పేజీలు

## మాజీ సీఎం జగన్‌ను కలిసిన పెంద్ర వీరన్న



**తాడేపల్లి/నర్సాపురం,మేజర్‌న్యూస్:** మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ రాష్ట్ర అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డిని వైసీపీ ఎంబీసీ విభాగం రాష్ట్రఅధ్యక్షులు పెంద్ర వీరన్న మర్యాద పూర్వకంగా కలిశారు. గురువారం తాడేపల్లిలోని వైయస్ జగన్ కార్యాలయంలో కలసి రాష్ట్రవ్యాప్తంగా సంచార జాతులుఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు.

ఈ సందర్భంగా జగన్మోహన్ రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ చేస్తున్నఅరాచకాలపై ధైర్యంగా ఉండాలని, త్వరలో మంచిరోజులు వస్తాయని చెప్పినట్లు వీరన్న వివరించారు. కూటమి ప్రభుత్వం కక్షసాధింపు రాజకీయాలు చేస్తుందని, ఇటువంటి రాజకీయాలు మునుపు ఎన్నడు చూడలేదని జగనన్నట్లు తెలిపారు. కార్యకర్తలంతా ధైర్యంగా ఉండి పార్టీని మరింతఅభివృద్ధి చేయాలని, నేనెప్పుడూ మీవెంటే ఉంటానని తెలిపినట్లు వీరన్న వివరించారు.

### పిఠాపురం ప్లీనరీకి

# తరలుతున్న జన సైన్యం

నర్సాపురం,టిపి.గూడెం,భీమవరం, ఉంగుటూరు,పోలవరం జనసేన ఎమ్మెల్యేల భారీ ఏర్పాట్లు

ఉత్సాహంగా ఉమ్మడి ప.గో జిల్లా వ్యాప్తంగా కదులుతున్న జనసైనికులు



**ఏలూరు,సూర్యబ్యూరో :** పిఠాపురంలో ఈనెల 14వ తేదీ శుక్రవారం జరిగే జనసేన జయకేతనం ప్లీనరీ సమావేశానికి ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలోని 15అసెంబ్లీ నియోజకవర్గాల నుండి భారీగా జనసైనికులు తరలి వెళ్తున్నారు. అందుకోసం ఆపార్టీల నాయకులు ప్రత్యేక బస్సులు భారీగా ఏర్పాటు చేశారు. పెద్ద సంఖ్యలో కార్లు కూడా ఏర్పాటు చేశారు. ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలో జనసేనకు నర్సాపురం, భీమవరం, తాడేపల్లిగూడెం, ఉంగుటూరు, పోలవరం, నియోజకవర్గాల నుండి శాసనసభ్యులు ఉన్నారు. నర్సాపురం నుండి జనసేన తరపున బొమ్మిడి నాయకర్,భీమవరంనుండి పులపర్తి రామాంజనేయులు, తాడేపల్లిగూడెం నుండి బొలిశెట్టి శ్రీనివాస్,ఉంగుటూరు నుండి పత్సమట్ల ధర్మరాజు, పోలవరం నుండి చిర్రి బాలరాజు ఎన్నికైన విషయం విధితమే. అదేవిధంగా ఏలూరు నుండి ఆర్టీసీ రీజనల్ చైర్మన్‌గా రెడ్డి అప్పలనాయుడు బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఇంకా ప్రతిఅసెంబ్లీ నియోజక వర్గ నుండి జనసేన ఇన్చార్జిలు భారీగా జన సమీకరణ చేస్తున్నారు. ముఖ్యంగా యువతను సమీకరిస్తున్నారు. రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి, జనసేన అధినేత కొణిదెల పవన్ కళ్యాణ్ చేయబోతున్న ప్రసంగంపై సర్వత్రా ఉత్కంఠత నెలకొంది. జనసేన పార్టీ నాయకులు కూడా రాజకీయంగా ఆయన ఏంమాట్లాడుతారో, వైయస్సార్సీపిపై ఆయన చేయబోతున్న విమర్శ నాస్త్రాలు ఎలా ఉంటాయో? నన్నఆసక్తి అందరిలో నెలకొంది. కాగా పవన్ కళ్యాణ్ కూటమిప్రభుత్వ కార్యక్రమాలను వివరించడంతో పాటు, జనసేన భవిష్యత్ కార్యాచరణను ప్రకటించి జనసైనికులకు దిశానిర్దేశం చేయనున్నారు. జనసేన రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్, రాష్ట్ర పౌరసరఫరాలశాఖ మంత్రి నాదెండ్లమనోహార్, నూతనంగా శాసనమండలికి ఎన్నికైన

- తరువాయి 2లో..

## నేటి నుంచి పాలకొల్లు ఆసుపత్రిలో డయాలసిస్ సేవలు 2లో..





### పటిష్టంగా సీఎం చంద్రబాబు

## పర్యటన ఏర్పాట్లు

**తణుకు,మేజర్‌న్యూస్:** ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను ఎటువంటి పొరపాట్లకు తావులేని విధంగా పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈనెల 15వ తేదీ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తణుకు పట్టణంలో పర్యటించి పలు కార్యక్రమాలలో పాల్గొననున్న సందర్భంగా పర్యటన ఏర్పాట్లపై స్థానిక మున్సిపల్ కార్యాలయం సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి, జిల్లా జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి తో కలిసి వివిధ శాఖల అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ

- తరువాయి 2లో..

### 15న ప్రతి గ్రామంలో

## స్వచ్ఛంధ్రా - స్వర్ణాంధ్ర జరగాలి

**జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి**



**ఏలూరు,మేజర్‌న్యూస్ :** జిల్లాలో ఈ నెల 15వ తేదీన ప్రతీ గ్రామ,వార్డు సచివాలయాల పరిధిలో స్వచ్ఛంధ్రా -స్వర్ణాంధ్ర కార్యక్రమం సమర్ధవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి తెలిపారు. స్థానిక కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి గురువారం సబ్‌కలెక్టర్లు,జిల్లా అధికారులు,రెవిన్యూ అధికారులతో కలెక్టర్ టేలి కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం రూపొందించిన యాప్‌నందు స్వచ్ఛంధ్రా కార్యక్రమాల వివరాలను నమోదుచేయాలని కలెక్టర్ తహశీల్దార్లకు సూచించారు. పర్యావరణానికి హాని కలిగించే ప్లాస్టిక్ ఉద్గారాలను పూర్తిగా నిషేధించాలని కలెక్టర్ చెప్పారు. ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నిషేదించాలని, విక్రయాలనుసైతం అరికట్టాలన్నారు. భూమిలో కుళ్లిపోయే పదార్థాలను మాత్రమే వినియోగించాలని కలెక్టర్ చెప్పారు. స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా ప్రతినెల మూడవ శనివారం ఒక అంశాన్ని ప్రామాణికంగా తీసుకుని పెద్ద ఎత్తున కార్యక్రమాన్ని నిర్వహిస్తుందన్నారు.

- తరువాయి 2లో..

## కేంద్ర మంత్రి వర్మను పరామర్శించిన బిజెపి రాష్ట్ర నేత

### సోము వీర్రాజు, గ్రంధి, పలువురు ప్రముఖులు

**భీమవరం, మేజర్‌న్యూస్ :** ఢిల్లీలో బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో స్వల్ప గాయాలతో బయటపడ్డ కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మను మాజీ బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు, జాతీయ కార్యవర్గ సభ్యులు సోము వీర్రాజు, భీమవరం మాజీ ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ తోపాటు పలువురు శ్రేయోభిలాషులు, కూటమి పార్టీల నాయకులు గురువారం భీమవరంలోని భూపతిరాజు శ్రీనివాస వర్మ నివాసం వద్ద ఆయన్ని కలిసి పరామర్శించారు. శ్రీనివాసవర్మ ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. డాక్టర్ల సూచన మేరకు విశ్రాంతి తీసుకొని త్వరగా కోలుకోవాలని శ్రీనివాస వర్మకు సోమువీర్రాజు సూచించారు. కేంద్రమంత్రి వర్మనుపరామర్శించినవారిలో బిజెపి మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు నిర్మల కిషోర్, ఉపాధ్యక్షురాలు ఎస్.ఆర్.ఆర్.పి సుభద్ర దేవి, వైసిపి సీనియర్ నాయకులు కామన నాగేశ్వరరావు, విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు వి.వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షు



లు వేణుగోపాలరాజు,టిడిపి రాష్ట్ర కార్యదర్శి కోళ్ల నాగేశ్వరరావు, డిఎన్ఆర్ కాలేజీ సెక్రటరీ గాదిరాజు బాబు, బిజెపి జిల్లా అధ్యక్షురాలు శ్రీమతి ఐ. శ్రీదేవి, మాజీజిల్లా అధ్యక్షులు తాతాజీ,నర్సాపురం పార్లమెంట్ కన్వీనర్ పేరిచర్ల సుభాష్ రాజు,బిజెపి తాడేపల్లి గూడెం నియోజవర్గ కన్వీనర్ ఈతకోట తాతాజీ, బిజెపి భీమవరం నియోజకవర్గ కన్వీనర్ కాగిత సురేంద్ర, శ్రీ విష్ణు కాలేజీ సొసైటీ డైరెక్టర్ అడ్మిన్ జె. ప్రసాద్‌రాజు,డైరెక్టర్

- తరువాయి 2లో..

# నేటి నుంచి పాలకొల్లు ఆసుపత్రిలో డయాలసిస్ సేవలు

**వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ రాక**
**మంత్రి రామానాయుడు కృషి ఫలితం**



**పాలకొల్లు,మేజర్‌న్యూస్:** పాలకొల్లుకు డయాలసిస్ సెంటర్‌కు కృషిచేసిన ఘనత మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు దక్కుతోంది. దీర్ఘకాలికంగా పట్టణ, పరిసర ప్రాంతాలవాసులు ఎదురుచూస్తున్న డయాలసిస్ సేవలు శుక్రవారం ప్రారంభం కాబోతున్నాయి. పాలకొల్లు వంద పడకల ఏరియా ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రారంభించనున్న ఈ సేవలు మంత్రి రామానాయుడు తో కలిసి రాష్ట్ర వైద్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ప్రారంభించనున్నారు. సుమారు కోటి రూపాయలు వ్యయంతో ఏర్పాటు చేస్తున్న ఈ డయాలసిస్ సెంటర్ ను కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మంజూరైన రెండు డయాలసిస్ సెంటర్లో ఇది ఒకటి. ప్రజలతోపాటు వైద్యుల సైతం కోరుకుంటున్న దీనిని పాలకొల్లులో ఏర్పాటు చేయాలని మంత్రి రామానాయుడు ప్రతిష్టాత్మకంగా తీసుకొని సాధించారు. అంతేకాదు. ఈ సెంటర్ త్వరితంగా మొదలయ్యేలా ప్రతిక్షణం దీని పైనే దృష్టి సారించి ఏర్పాటు పనులను సైతం స్వయంగా పర్యవేక్షించారు. ఈ ప్రాంతాల ప్రజలకు డయాలసిస్ సేవలతో బహుళ ప్రయోజనాలు చేకూరనున్నాయి. ఇప్పటివరకు డయాలసిస్ బాధిత రోగులు దూర ప్రాంతాలైన భీమవరం, తణుకు, తాడేపల్లిగూడెం, రాజమండ్రి తదితర దూర ప్రాంతాలకు వెళ్ళవలసి వస్తుంది. అది కూడా ఆస్పత్రి స్లాట్ నిర్ణయించడంతో పగలు రాత్రి అనే తేడా లేకుండా వెళ్లడంతో ఇబ్బందులతోపాటు అధికంగా ఖర్చు చేయాల్సి వస్తుంది. దీంతో పేద మధ్యతరగతి వర్గాలు ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నారు. కొందరు రోగులు అయితే వారానికి రెండుసార్లు వెళ్ళవలసి వస్తుంది. ఇకనుంచి ఇటువంటి బాధలు, అవస్థలు ఉండవు. పాలకొల్లులో ప్రారంభించే సెంటర్లో రోజుకు 15 మంది వరకు డయాలసిస్ సేవలు అందబోతున్నాయి. అందుకు ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేశారు. ఐదు హిమో డయాలసిస్ మిషన్ల తో పాటు ఐదు బెడ్ లు, వాటర్ ప్లాంట్ సిద్ధం చేశారు. వైద్య సేవలకు వైద్యుడు, డయాలసిస్ టెక్నీషియన్, స్టాఫ్ నర్స్, ఏసిఎమ్ ఇతర సిబ్బంది ఉంటారు. ఇప్పటికే డయాలసిస్ సేవలు పొందేందుకు 40 మంది వరకు రోగులు పేర్లు నమోదు చేసుకున్నారు.

## పని భారం తగ్గించండి మహాప్రభో

**– పంచాయితీ కార్యదర్శుల ఆవేదన**



**ఉండి,మేజర్ న్యూస్ :** పంచాయతీ కార్యదర్శులపై పని భారం తగ్గించి ఒత్తిడికి గురికాకుండా పంచాయతీరాజ్ చట్టంలో ఉన్న పనులు చేయించుకునే విధంగా వెసులు బాటు కల్పించండి మహా ప్రభో అని మండల పరిధిలోని గ్రామపంచాయతీ కార్యదర్శులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు విస్తరణ అధికారి వెంకటరెడ్డికి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా కార్యదర్శుల సంఘ మండల అధ్యక్ష కార్యదర్శులు జేవీటి నాయుడు కేశిరెడ్డి గోపాలకృష్ణ మాట్లాడుతూ ప్రభుత్వం వివిధ సర్వేల పేరుతో రోజురోజుకి పని భారం పెంచుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. సర్వేలతో క్షణం తీరిక లేక పని ఒత్తిడికి గురవుతున్నామని పేర్కొన్నారు. పని భారం పెరగడంతో అనారోగ్య పాలవుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం గోరుచుట్టుపై రోకలిపో టుగా ఒకపక్క సర్వేలతోనూ, మరో పక్క గ్రామాల మౌలిక వసతులు కల్పనకు రాజకీయ సభలు,సమావేశాలు ఏర్పాటుకు తమపై ఒత్తిడి తీసుకురావటం ఎంతవరకు సబబు అని వారు ప్రశ్నించారు. క్షణం తీరికలేని పని భారంతో కుటుంబ సభ్యులకు దూరమవుతు న్నా మని,పని భారం తగ్గించాలని వారు డిమాండ్ చేశారు.కార్యదర్శుల పరిధిలో ఉన్న పనులను మాత్రమే చేయించుకునే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని వారి విజ్ఞప్తి చేశారు.

## రొయ్యలకు గిట్టుబాటు ధర కల్పించి రైతులను ఆదుకోవాలి : సిపిఎం

ఏలూరు,మేజర్ న్యూస్ : రొయ్యకు గిట్టుబాటు ధర కల్పించి రైతులను ఆదుకోవాలని సిపిఎం ఏలూరు జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. జిల్లా కార్యదర్శి ఎ.రవి ఒక ప్రకటన తెలిపారు. రొయ్యల కొనుగోలు కంపెనీలు సిండికేట్గా ఏర్పడి కొనుగోలు ధరను తగ్గించడం వలన రొయ్యల రైతులు తీవ్ర నష్టాలకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో వనామి రొయ్యల ఫీడ్ ధర టన్నుకు తన్ను 45 వేలు ఉంటే ప్రస్తుతం ఆ ధర 1లక్ష 5వేలుకు పెరిగిందని, పెరిగిన ఉత్పత్తి ఖర్చుకు అనుగుణంగా రొయ్యకు గిట్టుబాటు ధర పెరగలేదని అన్నారు.పెరిగిన ఖర్చులకు అనుగుణంగా రైతుకు గిట్టుబాటు ధర కల్పించి రొయ్యల రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. నాణ్యమైన సీడ్ అందించాలని, ఆక్వా రైతులకు యూనిట్ విద్యుత్ ధర 1.50 సబ్సిడీ రైతులందరికీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

## రాజవరం స్మశాన వాటికలో బోరుకు శంకుస్థాపన



**కొయ్యలగూడెం,మేజర్ న్యూస్ :** మండలంలో రాజవరం గ్రామ ఎస్.సి. స్మశాన వాటికలో మంచినీటి బోరు నిర్మాణానికి గురు వారం గ్రామపంచాయతీ సర్పంచ్ ఏలేటి చిన్న తుక్కయ్య శంకుస్థాపన చేయడం జరిగింది. గ్రామానికి చెందిన తెరిస్సా మహిళా మండలి ఆధ్వర్యంలో కాకర్లమూడి భాస్కరరావు, రాములమ్మ దంపతుల జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యుల సౌజన్యంతో మంచినీటి బోరు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా కాకర్లమూడి రాజేశ్వరరావు మాట్లాడుతూ ఎస్సీ స్మశాన వాటికలో అంత్యక్రియలు నిర్వహించే సమయంలో మంచినీరు లేక నీరు లేక ప్రజలు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని తమ తల్లిదండ్రుల జ్ఞాపకార్థంగా లక్ష రూపాయల సొంత ఖర్చులతో మంచినీటి బోరును ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. సర్పంచ్ తుక్కయ్య మాట్లాడుతూ స్మశాన వాటికలో మంచినీరు బోరు నిర్మించడానికి దాతలు ముందుకు రావడం హర్షించదగ్గ విషయమని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి రామచంద్రరావు, అచ్చుత్, కొడారి వెంకులు, కాకర్లమూడి రాజుపాల్, ఆనంద భాస్కర్, విజయ భాస్కర్, సోమరాజు, తమిర్చి వీర్రాజు, సురేష్, కొడారి వంశీ, భీమడోలు చిన్న దుర్గారావు, దానియేలు, సుబ్బారావు పాల్గొన్నారు.

# పటిష్టంగా సీఎం చంద్రబాబు పర్యటన ఏర్పాట్లు

మొదటిపేజి తరువాయి

నాగరాణి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటనకు సంబంధించిన పనులుపై ఆయా శాఖల అధికారులతో సమీక్షించి పలు సూచనలు జారీ చేశారు. సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో ఉండి యుద్ధ ప్రాతిపదికన పనులు పూర్తి చేయాలన్నారు. ముఖ్యమంత్రి పాల్గొనే కార్యక్రమాలలో అధికారులకు అప్పచెప్పిన బాధ్యతలను సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు. ముఖ్యమంత్రి పర్యటన మొదలుకొని పూర్తి అయ్యేవరకు ఎటువంటి పొరపాట్లు జరగకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లను చేయాలని పోలీస్ శాఖ అధికారులకు సూచించారు. ప్రభుత్వ కార్యక్రమాలపై అధికారులతో జరిగే సమావేశంలో ముఖ్యమంత్రి అడిగే ప్రశ్నలకు సరైన సమాధానం చెప్పేలా పూర్తి సమాచారంతో అధికారులు సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. ఎండలు ఎక్కువగా ఉన్నందున హెలిప్యాడ్, ప్రజా వేదిక, ఎన్టీఆర్ పార్క్ వద్ద త్రాగునీరు ఇబ్బంది లేకుండా చూడాలని, శానిటేషన్ ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆయా శాఖ అధికారులును ఆదేశించారు.ముఖ్యమంత్రి పర్యటన అంతా ప్రశాంత వాతావరణంలో జరిగేలా అధికారులు, సిబ్బంది అందరూ సమన్వయంతో కలిసి పని చేసి విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి కోరారు.జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి, డైరెక్టర్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ సంపత్ కుమార్, జిల్లా జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి, ముఖ్యమంత్రి ప్రోగ్రాం కోఆర్డినేటర్ పెందుర్తి వెంకటేష్, రాజమండ్రి ఆర్డిఎంఎ నాగ నరసింహారావు, తొలుత ముఖ్యమంత్రి సెక్యూరిటీ అధికారులతో కలిసి పాలిటెక్నిక్ కళాశాలలో హేలీ ప్యాడ్, ఎల్ వన్, ఎల్ టు గ్యాలరీ ఏర్పాటు, జడ్పీ హైస్కూల్లో ప్రజా వేదిక, ఎన్టీఆర్ పార్క్ జ్యూయల్ హెూమ్ ప్రాంతాలను పరిశీలించి ఆదేశాలను జారీ చేశారు.ఈ సమీక్ష సమావేశంలో జిల్లా ఎస్పీ అద్నాన్ నయీమ్ అస్మి, జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, జిల్లా అడిషనల్ ఎస్పి వి. భీమారావు, ఆర్డీవోలు ఖతీబ్ కౌసర్ భానో, దాసిరాజు, కె.ప్రవీణ్ కుమార్ రెడ్డి, కెఆర్ఆర్‌సి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ బి.శివన్నారాయణరెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, తహశీల్దార్లు, తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## పిఠాపురం ప్లీనరీకి తరలుతున్న జన సైన్యం

మొదటిపేజి తరువాయి

పార్టీ ప్రధానకార్యదర్శి,పవన్‌కళ్యాణ్ సోదరుడుకొణిదల నాగబాబు కూడా కీలక ప్రసంగం చేస్తారని ఆపార్టీ శ్రేణులు భావిస్తున్నారు. ఈవిధంగా ఉమ్మడిజిల్లాలోని అన్ని నియోజకవర్గాల నుండి భారీ సంఖ్యలో జనసైనికులు తరలి వెళ్తున్నారు. పిఠాపురంలో జరిగే జనసేన ప్లీనరీఆపార్టీలో,ముఖ్యంగా జనసైనికుల్లో నూతనోత్సాహం కలిగిస్తుందదంద నడంలో అతిశయోక్తి లేదు.

## 15న ప్రతి గ్రామంలో స్వచ్ఛంధ్రా - స్వర్ణాంధ్ర జరగాలి

మొదటిపేజి తరువాయి


కాలుష్యంతో దెబ్బతింటున్న పర్యావరణాన్ని పరిరక్షించడానికి కేంద్ర,రాష్ట్రప్రభుత్వాలు ప్రత్యేకదృష్టి సారించాయ న్నారు. ఈనెల 15వ తేదీన జిల్లా వ్యాప్తంగా ఈ కార్యక్రమాలు జరుగుతాయ న్నారు. ప్రజల భాగ స్వామ్యంతో పెద్ద ఎత్తున కార్యక్రమాలు నిర్వహిస్తామ న్నారు.ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో స్వచ్ఛత కార్యక్రమం నిర్వహించాలని ఆదేశించారు. జిల్లాలోని అన్ని కళాశాలలు, పాఠశాలలు, ప్రభుత్వ వసతి గృహాలు, పరిశ్రమలు, ఆర్టీసీ బస్టాండ్, కూరగాయలు మార్కెట్, మార్కెట్‌యార్డు, రైతుబజార్లు, దేవాలయాలు, పర్యాటక ప్రాంతాలు, ప్రజలు అధికంగా సంచరించే ప్రాంతాలు,ప్రధానకూడళ్లలో పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టాలన్నారు. పారిశుద్ధ్య కార్యక్రమాల ద్వారా పర్యావరణాన్నికి, ప్రజలకు కలిగే మేలుపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ప్రతి గ్రామంలో తాగునీటి చెరువులన్ని ఈ కార్యక్రమంతో పరిశుభ్రపరచాలన్నారు. పర్యావరణానికి హాని లేని వస్తువులను మాత్రమే ప్రజలు వినియోగించేలా చైతన్య కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. భూమిలో కలిసిపోయే పదార్థాల కు మాత్రమే ప్రాధాన్యత నివ్వాలన్నారు. ఆయా శాఖల అధికారులు చేపట్టే ఈ కార్యక్రమాలను ఆన్‌లైన్‌లో పొందుపర చాలన్నారు. వారు నిర్వహించే కార్యక్రమాలకు ఫోటోలు తీసి స్వచ్ఛాంధ్ర వెబ్ సైట్‌లో నిక్షిప్తం చేయాలన్నారు. ఈ కార్యక్ర మాలపై రాష్ట్రస్థాయిలోనూ పర్యవేక్షణ ఉంటుందని వివరించారు. శ్రద్ధతో నిక్కచ్చిగా కార్యక్రమాలు నిర్వహించాలని పలు సూచనలు చేశారు.పరిశుభ్రమైన గ్రామం,మున్సిపాలిటీ,వార్డు, తదిరాలను గుర్తించి అవార్డులు కూడా ఇవ్వడం జరుగుతుందన్నారు .అనంతరం మిస్సింగ్ ఎంప్లాయిస్ డేటా ఎంట్రీ పై ఆయా జిల్లా అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. పోలీస్ ,విద్యా శాఖలో అత్యధికంగా నమోదు చేయవలసిందని ఈ విషయంపై వెంటనే ప్రత్యేక శ్రద్ధ తీసుకొని డేటా ఎంట్రీ పూర్తి చేయాలన్నారు .సమావేశంలో అడిషనల్ ఎస్పీ ఎన్.సూర్యచంద్రరావు,నూజివీడు సబ్ కలెక్టర్ స్మరణరాజ్,ఆర్డీవోలు జిల్లా రెవిన్యూ అధికారి వి.విశ్వేశ్వరరావు, వివిధ శాఖల జిల్లా అధికారులు,మండల తహశీల్దారు, తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర మంత్రి వర్మను పరామర్శించిన బిజెపి రాష్ట్ర నేత సోము వీర్రాజు, గ్రంధి, పలువురు ప్రముఖులు

మొదటిపేజి తరువాయి

స్టూడెంట్స్ ఎఫైర్స్ పి శ్రీనివాసరాజు, రమేష్ రాజు, పెద్ద సంఖ్యలు శ్రేయోభిలాషులు,కూటమి పార్టీల నాయకులు ఉన్నారు.కేంద్ర మంత్రి వర్మ మోకాలికి తగిలిన గాయాన్ని ప్రముఖ ఆర్థోపెడిక్ డాక్టర్ శివ శంకర్ పరిశీలించారు. మోకాలికి బలంగా గాయం తగిలిందని అయితే ప్రమాదం లేదని, కొద్దిరోజులు విశ్రాంతి తీసుకోవాలని కేంద్రమంత్రి వర్మకు డాక్టర్ శివ శంకర్ సూచించారు.కేంద్రమంత్రి వర్మ ఆరోగ్య పరిస్థితిని ఫోన్ ద్వారా అడిగి తెలుసుకున్నారు శ్రీ విష్ణు విద్యా సంస్థల చైర్మన్ విష్ణు రాజు కేంద్ర మంత్రి వర్మ త్వరగా కోలుకోవాలని విష్ణు రాజు ఆకాంక్షించారు.

## స్వర్ణ వారిగూడెంలో ఇరువర్గాలు మధ్య ఘర్షణ



**జీలిగుమిల్లి,మేజర్ న్యూస్:** జీలిగుమిల్లి మండలం స్వర్ణ వారిగూడెంలో పొగాకు బ్యారెన్ వద్ద ఇరువర్గాలు మధ్య ఘర్షణ జరిగింది. దాడిలో 6గురు వ్యక్తులకి గాయాలు అయ్యాయి. చికిత్స నిమిత్తం వారిని జంగారెడ్డిగూడెం ప్రాంతీయ ఆసుపత్రి తరలించారు.

## ఫైలేరియా వ్యాధిగ్రస్తులకు కిట్లు పంపిణి



**జీలుగుమిల్లి, మేజర్ న్యూస్:** ఫైలేరియా వ్యాధిగ్రస్తులకు ఐదు రకాల వస్తువులతో కూడిన కిట్లు పంపిణీ చేసినట్లు సబ్ యూనిట్ అధికారి వి పెద్దిరాజు తెలిపారు. గురువారం కామయ్యపాలెం, జీలుగుమిల్లి పీ హెచ్ సి వైద్య అధికారులు డాక్టర్ హేమలత, డాక్టర్ గాయత్రి ఆధ్వర్యంలో ఆయా పీహెచ్ సి ల పరిధిలో ఉన్న ఐదుగురు ఫైలేరియా వ్యాధిగ్రస్తుల ఇళ్లకు వెళ్లి వ్యాధిపై అవగాహన కల్పించినట్లు తెలిపారు. ఫైలేరియా వ్యాధి ఉన్న ప్రతి ఒక్కరు ప్రతిరోజు టబ్బులో వేడి నీరు పోసి దానిలో ఫైలేరియా ఉన్న కాలుని ఉంచి వేడి నీటితో శుభ్రం చేసుకుని మెత్తటి టవలతో శుభ్రంగా తుడిచి డాక్టర్లు ఇచ్చిన మందులను వాడటం వలన ఫైలేరియా వ్యాధి అదుపులో ఉంటుందని అవగాహన కల్పించారు. ఫైలేరియా వ్యాధిగ్రస్తులకు ఒక టబ్బు, టవల్, మగ్గు, డెటాల్ సోప్, ఆయింట్మెంట్ మందులను ఉచితంగా అందజేశారు. ప్రతినెల వైద్యులు అందించే మందులను విధిగా వాడుతూ వైద్యులు సలహాలను పాటిస్తే వ్యాధి తీవ్రత తగ్గి ఆరోగ్యంగా జీవిస్తారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ సరోజినీ, హెచ్ వి. జోగమ్మ, నాగరత్నం, హెల్త్ అసిస్టెంట్ కే ప్రసాద్, వెంకటేశ్వరరావు, వసంతరావు, బాలాజీ, రవీంద్ర, సుబ్బలక్ష్మి, ఆశ వర్కర్ రమణ తదితరులు పాల్గొన్నారు.

## కవ్వగుంట సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్‌కు అంతరాయం

**ఏలూరు,మేజర్ న్యూస్:** పెదవేగి సెక్షన్ పరిధిలో ఉన్న 33/11 కెవి కవ్వగుంట సబ్ స్టేషన్ లో మరమత్తులు నిమిత్తం కారణంగా ఈనెల 14వ తేదీ శుక్రవారం మధ్యాహ్నం 3 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలుపుదల చేయబడునని తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ ఆపరేషన్ సర్కిల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కె.ఎం.అంబేద్కర్ ఒక ప్రకటనలో తెలిపారు. దీనికరణంగా కవ్వగుంట సబ్ స్టేషన్ పరిసర ప్రాంతాలకు విద్యుత్ అంతరాయం ఏర్పడును. కనుక వినియోగదారులు గమనించి సహకరించవలసినదిగా అంబేద్కర్ కోరారు.

## 10లో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలి



**చింతలపూడి,మేజర్ న్యూస్ :** 10వ తరగతి పరిక్షల్లో విద్యార్థులందరూ ఉత్తమ ఫలితాలు సాధించాలని ఎస్ఎంసి చైర్మన్ జి.నాగరాజు,వైస్ చైర్మన్ డి.లలిత అన్నారు. మండలంలోని నాగిరెడ్డిగూడెం బాలికల పాఠశాల్లో గురువారం ప్రిన్సిపాల్ ఎం. బ్రాహ్మణేశ్వరమ్మ అధ్యక్షతన 10వ తరగతి విద్యార్థులు 81 మందికి ఎస్ఎంసి కమిటీ ఆధ్వర్యంలో405 పెన్నులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదవాలన్నారు. జిల్లా రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధించాలని సూచించారు. ప్రతి విద్యార్థి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. గత ఏడాది కంటే ట్రిపుల్ ఐటీలో ఎక్కువ సీట్లు సాధించే విధంగా కృషి చెయ్యాలన్నారు. ఈ కార్యక్రమంలో అనిల్ కుమార్, రజని,రామకృష్ణ తదితరులు ఉన్నారు.

## గుండుగొలను వంతెన నిర్మాణం పూర్తి చేయండి మహాప్రభో

**– వంతెన సాధన కమిటీ కన్వీనర్ సుమన్ బాబు డిమాండ్**



**భీమడోలు,మేజర్‌న్యూస్ :** గత మూడేళ్లుగా నత్తనడకన సాగుతున్న గుండుగొలను వంతెన నిర్మాణం త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందు బాటులోకి తీసుకురావాలని గుండుగొలను వంతెన సాధన కమిటీ కన్వీనర్ టి సుమన్ బాబు డిమాండ్ చేసారు. గురువారం గుండుగొలను గ్రామంలో ఆయన మాట్లాడుతూ వంతెన నిర్మాణం జాప్యం అవడానికి కారణమైన కాంట్రాక్టరును బ్లాక్ లిస్టులో పెట్టేలా కలెక్టర్ ,ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు. నిర్మాణం ఆలస్యం కావడంతో ఇప్పటి వరకు 23 మంది తీవ్రంగా గాయపడి,నలుగురు మృతికి కారణమైన కాంటాక్టర్ కు తక్షణమే డిస్మిస్ చేయాలని వాస్తవానికి 6 నెలల్లోనే వంతెన నిర్మాణం పూర్తి చేయాలని నిభందనలు ఉన్నప్పటికి తీవ్ర నిర్లక్ష్యం చేసారని పేర్కొన్నారు. అన్ని అడ్డంకులనూ దాటి స్లాబ్ వేయటానికి సిద్ధంగా ఉన్నా కేంద్ర జల రవాణా శాఖ అనుమతులు నిరాకరణ పేరుతో ప్రభుత్వం కాలయాపన చేస్తోందని తక్షణమే అనుమతులు ఇచ్చి వంతెన నిర్మాణం పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురా వాలని సుమన్ బాబు డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఆందోళన నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారు.


## గ్రామ పంచాయితీ కార్యాలయం- చినపాలపర్రు

### టెండరు ప్రకటన

ఆర్.ఒ.సి.నెం.02/2025 తేది:27.01.2025

ఏలూరు జిల్లా, ముదినేపల్లి మండలం,చినపాలపర్రు గ్రామ పంచాయితీ నందు 2025-2026 సంవత్సరమునకు అనగా 01.04.2025 నుండి 31.03.2026 కాంట్రాక్టు పద్ధతిపై యీ దిగువ తెలిపిన షెడ్యూలు దాఖలాపనులు నిర్వహించు టకుగాను సీల్డు టెండర్లు ది.19.03.2025తేది మధ్యాహ్నం:2గం॥ల వరకు గ్రామపంచాయితీ కార్యాలయము నందు పంచాయితీ కార్యదర్శి గారిచే గాని లేదా వారి అనుమతి పొందిన వారిచేగాని స్వీకరించబడి అదే రోజు మధ్యాహ్నం 3గం॥లకు హాజరు అయిన టెండర్లు దార్ల సమక్షములో సదరు టెండర్లు తెరవబడును.టెండరు షరతులు మిగిలిన విషయములు కార్యాలయ పనివేళలయందు తెలుసుకొనవచ్చును.

| వ.నెం. | పనివివరము | కాల పరిమితి | ధరావత్తు |
|---|---|---|---|
| 1 | పి.డబ్ల్యు ఎస్ పనులు -1వ్యక్తి | 01-04-2025 నుండి 31-03-2026 వరకు | రూ.1000/-(లేదా) తత్సమానమైన |
| 2 | పారిశుద్ధ్య సిబ్బంది -1వ్యక్తులు | 01-04-2025 నుండి 31-03-2026 వరకు | రూ.1000/-(లేదా) తత్సమానమైన |
| 3 | ఎలక్ట్రీషియన్ -1వ్యక్తి | 01-04-2025 నుండి 31-03-2026 వరకు | రూ.1000/-(లేదా) తత్సమానమైన |

గమనిక:1.గతములో పనిచేసినవారికి ప్రాధాన్యత యివ్వబడను.
2.గ్రామ పంచాయితీ నిధులను బట్టి చెల్లింపులు జరుపబడును.
3.టెండర్లు నిర్వహించుటకు (లేదా) రద్దు చేయుటకు పంచాయితీ వారికి పూర్తి అధికారము కలదు.

(సం॥)శ్రీమతి మొవ్వ జయలక్ష్మి
సర్పంచ్,చినపాపలర్రు గ్రామ పంచాయితీ
ముదినేపల్లి మండలం

(సం॥)డి.మౌనిజ
పంచాయితీ కార్యదర్శి, చినపాలపర్రు
గ్రామ పంచాయితీ ,ముదినేపల్లి మండలం

## గ్రామ పంచాయితీ కార్యాలయం- కోడూరు

### టెండరు ప్రకటన

ఆర్.ఒ.సి.నెం.02/2025 తేది:27.12.2024

ఏలూరు జిల్లా, ముదినేపల్లి మండలం,కోడూరు గ్రామ పంచాయితీ నందు 2025-2026 సంవత్సరమునకు అనగా 01.04.2025 నుండి 31.03.2026 కాంట్రాక్టు పద్ధతిపై యీ దిగువ తెలిపిన షెడ్యూలు దాఖలాపనులు నిర్వహించు టకుగాను సీల్డు టెండర్లు ది.19.03.2025తేది ఉదయం:11గం॥ల వరకు గ్రామపంచాయితీ కార్యాలయము నందు పంచాయితీ కార్యదర్శి గారిచే గాని లేదా వారి అనుమతి పొందిన వారిచేగాని స్వీకరించబడి అదే రోజు ఉదయం 12గం॥లకు హాజరు అయిన టెండర్లు దార్ల సమక్షములో సదరు టెండర్లు తెరవబడును.టెండరు షరతులు మిగిలిన విషయములు కార్యాలయ పనివేళలయందు తెలుసుకొనవచ్చును.

| వ.నెం. | పనివివరము | కాల పరిమితి | ధరావత్తు |
|---|---|---|---|
| 1 | పి.డబ్ల్యు ఎస్ పనులు -1వ్యక్తి | 01-04-2025 నుండి 31-03-2026 వరకు | రూ.1000/-(లేదా) తత్సమానమైన |
| 2 | పారిశుద్ధ్య సిబ్బంది -1వ్యక్తులు | 01-04-2025 నుండి 31-03-2026 వరకు | రూ.1000/-(లేదా) తత్సమానమైన |
| 3 | ఎలక్ట్రీషియన్ -1వ్యక్తి | 01-04-2025 నుండి 31-03-2026 వరకు | రూ.1000/-(లేదా) తత్సమానమైన |

గమనిక:1.గతములో పనిచేసినవారికి ప్రాధాన్యత యివ్వబడను.
2.గ్రామ పంచాయితీ నిధులను బట్టి చెల్లింపులు జరుపబడును.
3.టెండర్లు నిర్వహించుటకు (లేదా) రద్దు చేయుటకు పంచాయితీ వారికి పూర్తి అధికారము కలదు.

(సం॥)శ్రీమతి అడుసుమిల్లి కృష్ణ కుమారి
సర్పంచ్, కోడూరు గ్రామ పంచాయితీ
ముదినేపల్లి మండలం

(సం॥)డి.మౌనిజ
పంచాయితీ కార్యదర్శి, కోడూరు
గ్రామ పంచాయితీ ,ముదినేపల్లి మండలం

## గ్రామ పంచాయితీ కార్యాలయం- కోమర్రు

### టెండరు ప్రకటన

ఆర్.ఒ.సి.నెం.03/2025 తేది:13.03.2025

ఏలూరు జిల్లా, ముదినేపల్లి మండలం, కోమర్రు గ్రామ పంచాయితీ నందు 2025-2026 సంవత్సరమునకు అనగా 01.04.2025 నుండి 31.03.2026 కాంట్రాక్టు పద్ధతిపై యీ దిగువ తెలిపిన షెడ్యూలు దాఖలాపనులు నిర్వహించు టకుగాను సీల్డు టెండర్లు ది.20.03.2025తేది ఉదయం:11గం॥ల వరకు గ్రామపంచాయితీ కార్యాలయము నందు పంచాయితీ కార్యదర్శి గారిచే గాని లేదా వారి అనుమతి పొందిన వారిచేగాని స్వీకరించబడి అదే రోజు మధ్యాహ్నం 2గం॥లకు హాజరు అయిన టెండర్లు దార్ల సమక్షములో సదరు టెండర్లు తెరవబడును.టెండరు షరతులు మిగిలిన విషయములు కార్యాలయ పనివేళలయందు తెలుసుకొనవచ్చును.

| వ.నెం. | పనివివరము | కాల పరిమితి | ధరావత్తు |
|---|---|---|---|
| 1 | పి.డబ్ల్యు ఎస్ పనులు -1వ్యక్తి | 01-04-2025 నుండి 31-03-2026 వరకు | రూ.1000/-(లేదా) తత్సమానమైన |
| 2 | పారిశుద్ధ్య సిబ్బంది -1వ్యక్తులు | 01-04-2025 నుండి 31-03-2026 వరకు | రూ.1000/-(లేదా) తత్సమానమైన |
| 3 | ఎలక్ట్రీషియన్ -1వ్యక్తి | 01-04-2025 నుండి 31-03-2026 వరకు | రూ.1000/-(లేదా) తత్సమానమైన |

గమనిక:1.గతములో పనిచేసినవారికి ప్రాధాన్యత యివ్వబడను.
2.గ్రామ పంచాయితీ నిధులను బట్టి చెల్లింపులు జరుపబడును.
3.టెండర్లు నిర్వహించుటకు (లేదా) రద్దు చేయుటకు పంచాయితీ వారికి పూర్తి అధికారము కలదు.

(సం॥)శ్రీకూనపరెడ్డి శ్రీ సాయి కృష్ణ
సర్పంచ్, కోమర్రు గ్రామ పంచాయితీ
ముదినేపల్లి మండలం

(సం॥)కె.ఆదిలక్ష్మి
పంచాయితీ కార్యదర్శి, కోమర్రు
గ్రామ పంచాయితీ ,ముదినేపల్లి మండలం

# శ్రీ జనార్ధన,రంగనాయక స్వామివార్ల ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి





**– ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య (చంటి)**

**ఏలూరు,మేజర్ న్యూస్:** శ్రీ జనార్ధన, రంగనాయక స్వామివార్ల ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య (చంటి) ఆకాంక్షించారు. స్థానిక అగ్రహారంలోని శ్రీ జనార్ధన, నగరేశ్వర కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానంలో వేంచేసియున్న శ్రీ జనార్ధన స్వామి, శ్రీ రంగనాయక స్వామివార్ల తిరు కళ్యాణ బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. ఈనెల 15వ తేదీ వరకు నిర్వహించనున్న బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం సాయంత్రం నిర్వహించిన రథోత్సవం భక్తకోటికి నేత్రపర్వమైంది. తొలుత ప్రత్యేకంగా తీర్చిదిద్దిన రథంపై ఆలయ అర్చకులు వంగల పవన్ కుమార్ ఆధ్వర్యంలో స్వామివార్లను, అమ్మవార్లను కొలువుదీర్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న ఎమ్మెల్యే బడేటి చంటి తొలుత ఆలయంలో ప్రత్యేక పూజలను నిర్వహించారు.అనంతరం రథం వద్దకు చేరుకుని, అక్కడ కూడా ప్రత్యేక పూజలను నిర్వహించిన అనంతరం రథోత్సవాన్ని ప్రారంభించి, స్వయంగా కొంతదూరం రథాన్ని లాగారు. మేళతాళాలు, కోలాట నృత్యాల నడుమ రథోత్సవం ఆధ్యంతం కన్నుల పండువగా నగరంలోని ప్రధాన ప్రాంతాల మీదుగా కొనసాగింది. రథోత్సవంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకుండా ఏలూరు 1టౌన్ సిఐ సత్యనారాయణ, ఎస్సై నాగరాజులు బందోబస్తు ఏర్పాట్లను పర్యవేక్షించారు. అనంతరం ఎమ్మెల్యే చంటి మాట్లాడుతూ తరతరాలుగా వస్తోన్న సంస్కృతీ, సంప్రదాయాలకు ప్రతీకగా స్వామివార్ల బ్రహ్మోత్సవాలను నిర్వహించడం అభినందనీయమన్నారు. ప్రతిఏటా ఇదేవిధంగా రథోత్సవాన్ని నిర్వహించాలని ఆకాంక్షించారు. స్వామివార్లు, అమ్మవార్ల ఆశీస్సులు నియోజకవర్గ ప్రజలందరిపై ఉండాలని ఆయన ఆకాంక్షించారు. తొలుత ఎమ్మెల్యే చంటిని ఆలయ ఈవో సిహెచ్ నాగమునేశ్వరరావు, టిడిపి నాయకులు తూతా శ్రీనివాసరావులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కో – ఆప్షన్ సభ్యులు ఎస్సెమ్మార్ పెదబాబు, టిడిపి నాయకులు మామిళ్ళపల్లి పార్ధసారధి, తళిహ స్వామి కందాడై వెంకటాచార్యులు, ఎమ్ఎన్ శర్మ, మారం అను, పైడేటి రఘు, చలువాది శివకృష్ణ బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# అధికారులు చిత్తశుద్ధితో పని చేయాలి – మాజీ సర్పంచ్ కూనపరెడ్డి



**నరసాపురం,మేజర్న్యూస్ :**ప్రభుత్వ అధికారులు చిత్తశుద్ధితో సకాలంలోస్పందించి ప్రజా సమస్యలపై పనిచేయాలని వైఎస్పాలెం మాజీ సర్పంచ్, నరసాపురం మండల సర్పంచ్ల చాంబర్ మాజీ అధ్యక్షులు కూనపరెడ్డి వీర వెంకట విజయ రంగారావు అన్నారు. గురువారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రజలు కట్టే వివిధ రకాల పన్నుల సొమ్ముతో జీతాలు పొందుతున్న పని చేయని అధికారులు ప్రజలు మాకు మీరు వద్దు అంటే మీ పరిస్థితి ఏమిటి అని రంగారావు ప్రశ్నించారు.

నరసాపురం లో ఉన్న అనేక శాఖలలో పనిచేయని ఎంతోమంది అధికారులు ఆయన అన్నారు. ప్రజలకు మేలైన సేవలందించి సకాలంలో వారి సమస్యలు పరిష్కరిస్తే మంచి గుర్తింపు వస్తుందని,వీధికో బెల్ట్ షాప్, మండలానికి ఒక పేకాట క్లబ్ ఏర్పాటు చేయడం అభివృద్ధి చేయడమా అని కూనపరెడ్డి ప్రశ్నించారు. మంచి పనులు చేయండి.మంచి ప్రభుత్వం అనిపించుకోవాలే తప్ప లేకుంటే గతంలో టీడీపీకి 23స్థానాలు, ఇటీవల జరిగిన ఎన్నికల్లో వైసీపీకి 11 స్థానాల వచ్చినట్లే భవిష్యత్తులో రాబోయే పార్టీకి కూడా అలాగే ఉంటుందన్నారు. రైతులకు, ప్రజలకు ఉపయోగపడే మంచి అభివృద్ధి పనులుచేసి అధికారులు, కూటమి నాయకులు ప్రజా మన్ననలు పొందవలసిందిగా రంగారావు ఆ ప్రకటనలో కోరారు.

# షిర్డీ సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు



**ద్వారకతిరుమల,మేజర్న్యూస్:**మండలంలోని తిమ్మాపురం గ్రామంలో నిర్మించిన షిర్డీ సాయిబాబా ఆలయంలో గురువారము స్వామివారికి ప్రీతికరమైన రోజు కావడంతో ప్రత్యేక అభిషేకాలు పూజలు నిర్వహించారు.

భక్తులు వేకువ జాము నుండి భక్తిశ్రద్ధలతో అభిషేకాల్లో పాల్గొని భక్తిశ్రద్ధలను చాటుకున్నారు. అనంతరం ఆలయ కమిటీ వారు భక్తులకు తీర్ధ ప్రసాదాలు అందించారు.

# సబ్ డిఎఫ్ఓని అరెస్టు చేయాలి : బాధితునికి న్యాయం చేయాలి

**– జిల్లా ఆదివాసి ఐక్య కార్యాచరణ కమిటీ చైర్మన్ మొడియం శ్రీనివాసరావు**



**బుట్టాయిగూడెం,మేజర్ న్యూస్:** మడకం యాకోబు అనే వ్యక్తిని బూటు కాళ్లతో తన్ని, చిత్రహింసలు పెట్టిన సబ్ డి ఎఫ్ ఓ పై హత్యయత్నం కేసు నమోదు చేయాలని ఆంధ్రప్రదేశ్ ఆదివాసి జేఏసీ వైస్ చైర్మన్, ఏలూరు జిల్లా ఆదివాసి ఐక్యకార్యచరణ కమిటీ చైర్మన్ మొడియం శ్రీనివాసరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జంగారెడ్డిగూడెం ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బుట్టాయిగూడెం మండలం గుళ్లపూడి గ్రామానికి చెందిన మడకం యాకోబు ఆదివాసి నాయకులు గురువారం పరామర్శించారు. అనంతరం వారు విలేకరులతో మాట్లాడుతూ అటవీ నేరానికి విచారణ కై కన్నాపురం ఫారెస్ట్ రేంజ్ ఆఫీసుకు తీసుకు వెళ్లినట్లు తెలియజేశారు. ఒక గదిలో బంధించి విచక్షణరహితంగా బూటు కాళ్లతో కడుపులో తన్ని, కర్రలతో చితకబాది ప్రాణాపాయ స్థితికి చేరే విధంగా చిత్రహింసలకు గురిచేసిన సబ్ డి ఎఫ్ ఓ పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు,అటెంప్ట్ మర్డర్ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. బాధితుని భార్య మడకం అనిత తన భర్తను ఫారెస్ట్ డిపార్ట్మెంట్ సిబ్బంది అన్యాయంగా కొట్టారని, కడుపులో రక్తం గడ్డ కట్టిందని,కొట్టిన వారిపై కేసు పెట్టగా ఇంతవరకు ఎఫ్ఐఆర్ నమోదు చేయలేదని ఆవేదన వ్యక్తం చేసినట్లు తెలియజేశారు. బాధితున్ని పరామర్శించిన వారిలో ఆదివాసీ సంక్షేమ పరిషత్ డివిజన్ కార్యదర్శి తెల్లం లక్ష్మణరావు, బుట్టాయిగూడెం మండల అధ్యక్షుడు రవ్వా బసవరాజు, కార్యదర్శి ధర్ముల వెంకటేశ్వరరావు, ఆదివాసి కొండరెడ్ల సంఘం నాయకులు పట్ల రమేష్ కుమార్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# విద్యార్థి దశ నుంచే రహదారి భద్రతపై అవగాహన అవసరం



**ఏలూరు,మేజర్ న్యూస్:** విద్యార్థి దశ నుంచే రహదారి భద్రత నియమాలపై ప్రతి విద్యార్థి అవగహన పెంచుకోవడం ద్వారా ప్రమాద రహిత సమాజాన్ని నిర్మించ వచ్చునని మోటార్ వెహికల్స్ ఇన్స్పెక్టర్ పి.రమేష్ బాబు అన్నారు. గురువారం వట్లూరులోని రామచంద్ర ఇంజినీరింగ్ కళాశాలలో విద్యార్థులకు రహదారి భద్రతపై అవగాహన కార్యక్రమం జరిగింది. రాష్ డ్రైవింగ్ చేయడం వలన జరిగిన ప్రమాదాలను కొన్ని ఉదాహారణలతో రమేష్ బాబు విద్యార్థులకు వివరించారు. ద్విచక్ర వాహనాన్ని నడిపేటప్పుడు తప్పకుండా హెల్మెట్ను ధరించాలని, డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనం నడపడం నేరమన్నారు. రహదారి నియమ నిభందనలు పాటించకపోవడం వలన వాహన చోదకులతో పాటూ ఇతరుల ప్రాణాలకు కూడా ప్రమాదమన్నారు. ట్రిపుల్ డ్రైవింగ్, సెల్ ఫోన్ మాట్లాడుతూ మద్యపానం చేసి వాహనాలు నడపరాదని, 18 యేళ్లు నిండిన ప్రతి విద్యార్థి డ్రైవింగ్ లైసెన్స్ ను తప్పక పొందాలని అయన అన్నారు. ఈ కార్యక్రమములో కళాశాల సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు, వాహన తనిఖీ అధికారి పి.నరేంద్ర బాబు పాల్గొన్నారు.

# 10 విద్యార్థుల కోసం ప్రత్యేక తరగతులు నిర్వహించాలి

**– జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ**



**ఏలూరు,మేజర్ న్యూస్ :** జిల్లా పరిషత్ కార్యాలయంలో తూర్పుగోదావరి, ఏలూరు, పశ్చిమ గోదావరి జిల్లాల జెడి సోషల్ వెల్ఫేర్, బీసీ వెల్ఫేర్ ,ఎస్సి,బిసి కార్పొరేషన్ అధికారులతో సం క్షేమ పథకాల అమలు గురించి సమీక్షా సమావేశం నిర్వహించిన ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ. సమీక్షా సమావేశంలో సామాజిక సంక్షేమ రెసిడెన్షియల్ పాఠశాలలు,హాస్టళునిర్వహణ,శుభ్రత, భద్రతం రమైనచర్యలపై ప్రత్యేక దృష్టి సాధించాలి. హాస్టల్లో విద్యరులకు పోష్టికాహారం అందించెందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలి. 10వ తరగతి పరీక్షల కోసం ప్రత్యేక తరగతులు నిర్వహించాలని, విద్యార్థులు ఏ ఏ సబ్జెక్టు లలో వెనుకబడి ఉన్నారో తెలుసుకుని, వారిపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి సంబంధిత ఉపాధ్యాయులతో ప్రత్యేక తరగతులు నిర్వహించాలని అధికారులను చైర్ పర్సన్ పద్మశ్రీ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఇంచార్జ్ ముఖ్యకార్యనిర్వహణ అధికారి కె.భీమేశ్వరావు, జేడీ సోషల్ వెల్ఫేర్, బీసీ వెల్ఫేర్, బిసి కార్పొరేషన్ అధికారులు పాల్గొన్నారు.

# ప్రజల్లోకి న్యాయ సేవాధికార సంస్థ సేవలు



**ఏలూరు,మేజర్ న్యూస్:** రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ అమరావతి వారి ఆదేశాల ప్రకారం ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.రత్న ప్రసాద్ గురువారం ఏలూరు ,భీమడోలు కోర్టుల పరిధిలోని ప్యానల్ న్యాయవాదులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.రత్న ప్రసాద్ మాట్లాడుతూ ప్యానల్ న్యాయవాదులు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొనాలని, న్యాయ సేవాధికార సంస్థ అందించే ఉచిత సేవల పైన ప్రజలను ఎప్పటికప్పుడు చైతన్యం కలిగించాలని తెలిపారు. న్యాయవిజ్ఞాన సదస్సులలో ప్రజలకు చట్టాల పైన అవగాహన కలిగించడం, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందించే సంక్షేమ పథకాలను పొందటానికి అర్హులైన వారికి అవసరమైన పక్షంలో న్యాయ సహాయాన్ని అందించాలని సూచించారు. న్యాయ సేవాధికార సంస్థ ద్వారా నియమించబడిన న్యాయవాదులు ఆయా కేసులను త్వరితగతిన పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు.

## ఎల్ఎన్‌డి పేట పునరావాస కాలనీ సందర్శించిన-పోలవరం ప్రాజెక్ట్ పరిశీలన అధికారి అభిషేక్





**పోలవరం,మేజర్‌న్యూస్:** గోదావరి వరదలు సంభవించేలోగా ముంపు గ్రామాలలో ఉన్న నిర్వాసితులకు పునరావాసం, పునరాశ్రయం కల్పించుటకు ముందస్తు ప్రణాళికతో తగు చర్య తీసుకోవాలని పోలవరం ప్రాజెక్ట్ పరిశీలన అధికారి అభిషేక్ సంబంధిత అధికారులను ఆదేశించారు.గురువారం పోలవరం మండలం ఎల్ఎన్‌డి పేట పునరావాస కాలనీని సంబంధిత అధికారులతో కలిసి సందర్శించారు. ఏలూరు జిల్లాలోని పోలవరం ముంపు మండలాలు అయిన పోలవరం, వేలేరుపాడు,కుక్కునూర్ గ్రామాలకు సంభందించిన నిర్వాసితులకు పునరావాస,పునరాశ్రయం సంబంధించిఆర్అండ్ఆర్ ఆఫీసర్, ఐ.టి.డి.ఎ., కే.ఆర్.పురం,జంగారెడ్డిగూడెం ఆర్.డి.ఓ., ట్రైబల్ వెల్ఫేర్, హౌసింగ్, ఆర్ అండ్ బి, పంచాయతి రాజ్,ఏపీ ఈ డబ్ల్యు ఐడిసి , ఇఇ లు, డిఇలు లతో పోలవరం, బుట్టాయగూడెం, జీలుగుమిల్లి, కుకునూర్ ,వేలేరుపాడు మండలాల తహశీల్దార్లు, ఆర్ అండ్ ఆర్ సిబ్బందితో ప్రాజెక్ట్ ఆఫీసర్,కే.ఆర్.పురంఐటిడిఏ కార్యాలయ సమావేశ మందిరంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంబంధిత అధికారులకు పోలవరం ప్రాజెక్టుకు సంబంధించి కుక్కునూర్, వేలేరుపాడు మండలాలలో ముంపున కు గురి అగు 15 హేబిటేషన్‌కు ఆర్అండ్ఆర్ స్కీం కు సంబంధించి మార్చి, 20వ తేదీలోగా నివేదికలు సమర్పించాలని సంభందిత అధికారులను ఆదేశించారు. ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ అందచేసిన నిర్వాసితులను వారి కొరకు నిర్మించిన కాలనీలకు జూన్, 2025 గోదావరి వరదలు సంబవించడానికి ముందే తరలించాలని ఆదేశించారు. ప్రభుత్వం వారు నిర్ణయించిన నిర్దేశిత గడువు లోగా పోలవరం ప్రాజెక్ట్ భూసేకరణ, ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ నిర్వాసితులకు సక్రమంగా అందించుటకు అధికారులు నిబద్ధతతో పనిచేయాలన్నారు.సమావేశంలో ఐటిడిఏ పివో కె.రాములు నాయక్, జంగారెడ్డిగూడెం ఎం.వి. రమణ తదితరులు పాల్గొన్నారు.

## చాట్రాయి ఎమ్మార్వో సస్పెన్షన్



**చాట్రాయి,మేజర్ న్యూస్:** అవినీతి ఆరోపణలుతో ఏలూరు జిల్లా చాట్రాయి ఎంఆర్ఓ డి.ప్రశాంతిని జిల్లా కలెక్టర్ సస్పెండ్ చేశారు. 6నెలలు క్రితం బాధ్యతలు చేపట్టిన ఎంఆర్ఓ నిబంధ నలకు విరుద్ధంగా భూములకు మ్యూటేషన్ చేయడం, ఆఫీస్‌కు వచ్చే వారిపైన దురుసుగా ప్రవర్తించడం పైన పిర్యాదు చేసిన ప్రజలు. పిర్యాదులు పరిశీలించి కలెక్టర్ కె.వెట్రిసెల్వి రెండు సార్లు నోటీసులు ఇచ్చారు. అయినా ప్రవర్తన మారక పోవడంతో సస్పెండ్ చేసినట్లు కలెక్టర్ వెట్రిసెల్వి ప్రకటించారు.

## డిఎస్సీ కోచింగ్ కొరకు వెబ్ ఆప్షన్లు

**ఏలూరు,మేజర్‌న్యూస్ :** డిఎస్సీ కోచింగ్ కొరకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు కోచింగ్ సెంటర్లు ఎంపిక చేసుకోవ టానికి "ఎంపిక కాబడిన కోచింగ్ సెంటర్లలో" ఒక కోచింగ్ సెంటర్ ను ఎంపిక చేసుకోవటానికి వెబ్ ఆప్షన్లు ఇవ్వబడినట్లు సాంఘీక సంక్షేమ శాఖ జెడి వి. జయప్రకాష్ తెలిపారు. జ్ఞానభూమి పోర్టల్, https://mdfc.apcfss.in వెబ్ పోర్టల్ అందుబాటులో ఉందన్నారు. డిఎస్సీ కోచింగ్ కొరకు ధరఖాస్తు చేసుకొన్న ఎస్సీ, ఎస్టీ అభ్యర్థుల వివరములు https://mdfc.apcfss.in నందు పరిశీలించుకోవచ్చన్నారు. డిఎస్సీ కోచింగ్ కొరకు ధరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు ఉచిత డిఎస్సీ కోచింగ్ కొరకు కోచింగ్ సెంటర్ ను ఎంపిక చేసుకోవటానికి వెబ్ ఆప్షన్ అందుబాటులోఉందన్నారు. అభ్యర్థులు తమ తమ ప్రాధాన్యతను బట్టి కోచింగ్ సెంటర్ లను ఎంపిక చేసుకోవచ్చన్నారు. వెబ్ ఆప్షన్లు ఇవ్వటానికి చివరి తేది ఈనెల 15వ తేది అని పేర్కొన్నారు.

## నకిలీ విలేఖరి పై ఫోక్సో కేసు నమోదు

**ఏలూరు,మేజర్ న్యూస్ :** నకిలీ విలేఖరి పై ఫోక్సో కేసు నమోదు చేసిన ఏలూరు 3టౌన్ పోలీసులు.పలు కళాశాలల విద్యార్థినిలపై అసభ్యంగా ప్రవర్తించిన నేపథ్యంలోరామిశెట్టి ఉమామహేశ్వ రావు అనే యువకుడిపై కేసు నమోదు చేశారు. గతంలో ఇతనిపై పోలీస్ అధికారులు పలు ప్రాంతాలలో కేసులు నమోదు చేశారు.అతడిపై 56/2025, 354,323,506 పలు సెక్షన్ల కింద ఏలూరు 3 టౌన్ పోలీసులు కేసు నమోదు చేశారు.

## టిసిఎస్‌కి ఛాంబర్స్ డిగ్రీ విద్యార్థులు ఎంపిక



**పాలకొల్లు,మేజర్ న్యూస్:** స్థానిక బిఆర్ఆర్ ,జికెఆర్ చాంబర్స్ డిగ్రీ,పీజీ కళాశాలలో బీకాం తృతీయ సంవత్సరం చదువుతున్న ఏడుగురు విద్యార్థులు ప్రముఖ సాఫ్ట్వేర్ కంపెనీ టిసిఎస్ నిర్వహించిన రాత , మౌఖిక పరీక్షలు నిర్వహించబడినవి. ఈ ప్రాంగణ ఎంపీ కలలో తమ కళాశాలకు చెందిన ఏడుగురు విద్యార్థులు ఎంపికైనారని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ డి.వెంకటేశ్వరరావు తెలియజేసినారు.ఈ సందర్భంగా కళాశాలలో ఏర్పాటు చేయబడిన అభినందన సభలో ఎంపికైన టి. అనూష, జి.పూజిత, వి.నందిని వి. ప్రసన్న, వీ.నందిని ప్రియ, కే. జాహ్నవి, సందీప్ కుమార్లను కళాశాల చైర్మన్ కేవీ నరసింహరావు అభినందించారు.కళాశాలలో విద్యార్థులకు క్రమశిక్షణ కంపెనీస్ రిక్రూట్మెంట్ ట్రైనింగ్ మరియు మార్క్ ఇంటర్వ్యూలు నిర్వహించడం ద్వారా తమ విద్యార్థులు టిసిఎస్ లాంటి కేసెస్ లాంటి ప్రముఖ సాఫ్ట్వేర్ కంపెనీలకు ఎంపిక అవుతున్నారని భవిష్యత్తులో మరిన్ని క్యాంపస్ ఎంపికలకు తమ విద్యార్థులు ఎంపిక అవుతారని ఆశాభావాన్ని వ్యక్తపరిచినారు.కళాశాల సెక్రెటరీ కేవీ సీతారామరాజు మాట్లాడుతూ టెక్నికల్ స్కిల్స్, కమ్యూనికేషన్ స్కిల్స్, అర్థమెటిక్, రీజనింగ్, జనరల్ నాలెడ్జ్, కంప్యూటర్ స్కిల్స్ అత్యుత్తమ శిక్షణ ద్వారా తమ విద్యార్థులు ఈ అవకాశాలను అన్నారు.ఎంపికైన ఏడుగురు విద్యార్థులను కళాశాల అధ్యాపకులు రాధా మాధవి, సత్యవేణి,ఉష,శ్రీ,శిరీష,ప్రసన్న నాగదేవి,ప్లేస్మెంట్ అధికారులు యు.జానకి రామయ్య, టీ.మీనా కళాశాల యాజమాన్యం,తోటి విద్యార్థిని విద్యార్థులు అభినందించారు.

## కేంద్ర మంత్రి వర్మను కలిసిన నర్సాపురం బిజెపి నేతలు



**భీమవరం,నరసాపురం,మేజర్‌న్యూస్:** కేంద్ర ఉక్కు పరిశ్రమలశాఖ మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ బుధవారం ఢిల్లీలో పెను ప్రమాదం నుండి బయటపడ్డారు. గురువారం భీమవరంలోని ఆయన నివాసంలో నరసాపురంకు చెందిన బిజెపి నాయకులు మంత్రిని పరామర్శించి ఆరోగ్య పరిస్థితులు అడిగి తెలుసుకున్నారు.

నరసాపురం కన్వీనర్ మేకల సతీష్, రైల్వే కమిటీ సభ్యులు నడిపూడి పెద్దిరాజు, మెరుగుమోల నాగ దిల్లి భాస్కర్,కొప్పర్తి వెంకట్, గవర్నమెంట్ ఆసుపత్రి డైరెక్టర్ యనమల సతీష్ ప్రసాద్ రాజు,కడలి సూర్య నారాయణ, ఇంజిమూరి సురేష్ తదితరులు పాల్గొన్నారు. మంత్రి నివాసంలో ఉన్న ఎమ్మెల్సీ సోము వీర్రాజు, జిల్లా అధ్యక్షురాలు శ్రీదేవితో నర్సా పురంలో బిజెపి పార్టీ అభివృద్ధిపై కొద్దిసేపు ముచ్చటించారు.

## స్వర్ణాంధ్ర ఇంజనీరింగ్ కళాశాలకు రీసెర్చ్ సెంటర్ మంజూరు



**నరసాపురంరూరల్,మేజర్‌న్యూస్:** మండలంలోని సీతారాంపురంలో గల స్వర్ణాంధ్ర ఇంజనీరింగ్ కళాశాలకు రీసెర్చ్ సెంటర్ మంజూరు అయ్యింది. సివిఎస్ఈ,ఈఈఈ, ఈసీఈ, మెకానికల్ బ్రాంచ్ లకు కాకినాడ జేఎన్టీయూ రీసెర్చ్ సెంటర్ నిర్వహించేందుకు ఈ ఏడాది నుండి అవకాశం కల్పించింది.ఈ సందర్భంగా కళాశాలలో గురువారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో చైర్మన్ కేవీ సత్యనారాయణ, కోశాధికారి కొండవీటి త్రినాథ్, డైరెక్టర్ అద్దాల శ్రీహరి లు మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన నిర్మల్ భారత్, మేక్ ఇన్ ఇండియా లాంటి వాటికి ఈ రీసెర్చ్ సెంటర్ ఎంతో ఉపయోగపడుతుంది అన్నారు. విద్యార్థులు, అధ్యాపకులకు స్వర్ణాంధ్రలో రీసెర్చ్ సెంటర్ రావడం దూరప్రాంతాలకు వెళ్లే అవసరం లేకుండాఉంటుందన్నారు. రీసెర్చ్ సెంటర్ కు అవకాశం కల్పించిన కాకినాడ జేఎన్టీయూకి వారు కృతజ్ఞతలు తెలిపారు. కోఆర్డినేటర్‌గా వై వెంకటేష్ వ్యవహరిస్తారని అన్నారు. ఈకార్యక్రమంలో సివిఎస్ఈ, ఈఈఈ, ఈసీఈ, మెకానికల్ హెచ్ఓడిలు పి శ్రీనివాసులు, బి సుబ్రహ్మణ్యేశ్వరరావు, ఏ.సత్య నారాయణ, ఫ్రాన్సిస్ లూథర్, ప్రిన్సిపాల్‌లు సురేష్ కుమార్, పండరి నాథ్, పాలిటెక్నికల్ ప్రిన్సిపాల్ కిరణ్మయి, వైస్ ప్రిన్సిపాల్ గోపీచంద్ తదితరులు పాల్గొన్నారు.

## నూతనంగా నిర్మిస్తున్న రహదారి పనులు పరిశీలించిన ఎమ్మెల్యే బాలరాజు



### రూ.3.60 కోట్లతో తారు రోడ్డు నిర్మాణం

**జీలుగుమిల్లి,మేజర్‌న్యూస్:** రహదారి నిర్మాణంలో ఎటువంటి నిర్లక్ష్యం వహించకుండా నాణ్యమైన మెటీరియల్‌తో పనులు చేపట్టాలని పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు అధికారులకు ఆదేశించారు.గురువారం బర్రింకలపాడు నుండి దర్భగూడెం వరకు 3.60 కోట్ల రూపాయలతో నిర్మిస్తున్న తారు రోడ్డు రహదారి నిర్మాణ పనులను పరిశీలించారు.ఈ సందర్భంగా బాలరాజు మాట్లాడుతూ నిర్మాణంలో నాణ్యత లోపంలేకుండా నాణ్యత ప్రమాణాలు పాటించాలని సూచించారు .గత 30 ఏళ్లలో ఈరహదారికి మరమ్మతులు కూడా చేయలేదని అన్నారు. కూటమి ప్రభుత్వంలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నాయకత్వన గ్రామీణ ప్రాంతాలను అభివృద్ధి చేసేందుకు అత్యధికంగా నిధులు కేటాయిస్తున్నారని దానిలో భాగంగా గిరిజన గ్రామాలలో రోడ్ల నిర్మాణం చేసి గ్రామాల రూప రేఖలను మార్చి అభివృద్ధి బాటలోకి తీసుకు వెళు తున్నట్లు పేర్కొన్నారు.తమ ప్రభుత్వం సంక్షేమానికి అభివృద్ధికి సమానంగా ప్రాధాన్యతనిస్తున్నట్లువెల్లడించారు.వీరితోపాటు జనసేన పార్టీ నాయకులు సరిపల్లి సత్యనారాయణ రాజు, ఎంపీటీసీ నాలి శ్రీనివాస్ పాల్గొన్నారు.

## అమ్మవారి లడ్డు ప్రసాదాన్ని రూ.37 వేలకు దక్కించుకున్న సుంకవల్లి సాయి



జీలుగుమిల్లి,మేజర్ న్యూస్:శ్రీ శ్రీ జగదాంబ అమ్మవారి ఉత్సవాల సందర్భంగా అమ్మవారికి నైవేద్య ప్రసాదంగా ఉంచి ఏడు రోజుల పాటు పూజలు అందుకున్న 11 కేజీల లడ్డును వేలంపాట ద్వారా రూ. 37 వేలకు టిడిపి మండల అధ్యక్షుడు సుంకవల్లి సాయి వేలంపాట ద్వారా లడ్డూను దక్కించుకున్నారు. ఈ సందర్భంగా సాయి మాట్లాడుతూ శ్రీశ్రీ జగదాంబ అమ్మవారు అంటే తమ ఇలవేల్పు అని అన్నారు ఆ తల్లి కరుణాకటాక్షంతో తాను అన్ని రంగాలలో వృద్ధి చెందుతున్నట్లు పేర్కొన్నారు. అమ్మవారికి నైవేద్యంగా ఉంచిన ప్రసాదాన్ని ప్రతి ఏడు పాట ద్వారా తానే దక్కించుకుంటున్నానని తెలిపారు. ఈ ఏడాది కూడా లడ్డూను వేలం పాటలో దక్కించుకున్నట్లు ఆయన తెలిపారు. వేలం పాట ద్వారా దక్కించుకున్న లడ్డు ప్రసాదాన్ని ఆలయ కమిటీ సభ్యులు సంకువల్లి సాయికి అందజేశారు. ప్రసాదాన్ని శివలింగం రూపంలో అందించారు. లడ్డు ప్రసాదాన్ని తలపై పెట్టుకుని మంగళ వాయిద్యాలతో ఇంటి వరకు తీసుకువెళ్లారు. ఈ కార్యక్రమంలో జగదాంబ ఆలయ కమిటీ చైర్మన్ చిర్రి వెంకటేశ్వరరావు తాటాకులగూడెం సర్పంచ్ వనమా రాంబాబు, ఎంపీటీసీ నాలి శ్రీను, గద్దే సుబ్రమణ్యం, కోలా ధర్మరాజు .బోలగాని అఖిల్, సుంకవల్లి రాజేష్, ఉండవల్లి కిరణ్, ఎలమాటి విద్యాధరరావు,జాగ బత్తుల సాయిరాం, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## హోటల్ వ్యర్థాలు డ్రైన్లలోకి వదిలితే చర్యలు - కమిషనర్ అంజయ్య



నరసాపురం,మేజర్‌న్యూస్: పట్టణపరిధిలో హోటల్స్ నుండి వ్యర్థాలను డ్రెయిన్లోకి నేరుగా పంప కుండా మెష్ లు ఏర్పాటు చేసుకోవాలని, లేకుంటే చర్యలు తీసుకుంటామని మున్సిపల్ కమిషనర్ యం అంజయ్య స్పష్టం చేశారు. గురువారం పలు వార్డుల పర్యటనలో భాగంగా హోటల్స్ వ్యర్థాలు డ్రెయి న్లలోకి నేరుగా రావడం గమనించి తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ హోటల్స్ నిర్వాహకులు తప్పనిసరిగా వ్యర్థాలను డ్రెయి న్లోకి పంపే మార్గంలో మెష్ ఏర్పాటు చేసుకోవాల ని, లేకుంటే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుం టామని స్పష్టం చేశారు. ఈకార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్లు వేంద్ర ప్రసాద్ పాత్రుడు,సానిటరి మేస్త్రి కిషోర్.నరేష్. సచివాలయ సిబంది పాల్గొన్నారు.

## 15వ తేదీన సీడాప్ ద్వారా జాబ్ మేళా శిక్షణ

ఏలూరు,మేజర్‌న్యూస్: సొసైటీ ఫర్ ఎంప్లాయ్‌మెంట్ జనరేషన్ అండ్ ఎంటర్‌ప్రైజ్ డెవలప్‌మెంట్ ఇన్ ఆంధ్రప్రదేశ్,స్కిల్ డెవలప్‌మెంట్ ,డిస్ట్రిక్ట్ ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్చేంజ్ వారి ద్వారా ఈ నెల 14వ తేదీన జరగవలసిన జాబ్ మేళాను ఈనెల 15వ తేదీ శనివారానికి మార్చడమైనదని జిల్లా మైనారిటీ కార్పొరేషన్ కార్యనిర్వాహక సంచాలకులు ఎన్.ఎస్. కృపావరం గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. కనుక 'ఏలూరు జిల్లాలో' మైనారిటీ వర్గములకు (ముస్లిం, క్రైస్తవ, సిఖ్ , బౌద్ధ , జైన మొదలగు) చెందిన యువత కూడా ఈ జాబ్ మేళాలో పాల్గొని ఉద్యోగావకాశములను పొందగలరని ఆయన తెలిపారు.

వేదిక వివరములు.. 15వ తేదీ శనివారం గవర్నమెంట్ ఐ.టి.ఐ కాలేజి, సత్రంపాడు,ఏలూరు.ఉ.10లకు. నూజివీడు జగంగూడెం పివిసిహెచ్ఆర్ అండ్ ఎఎంపి బీకె ఐ.టి.ఐ కాలేజి,ఉ.9.30 గం.లకు. అలాగే, అన్ని మైనారిటీ వర్గములకు చెందిన అనగా, ముస్లిం, క్రైస్తవ, సిఖ్ బౌద్ధ ,జైన యువత తగిన అర్హతను బట్టి https://seedap.ap.gov.in అను వెబ్ సైటు నందు యూత్ రిజిస్ట్రేషన్ కాలమ్ నందు క్లిక్ చేసి, కోర్సు వివరాలు క్లిక్ చేయగా, వివిధ రంగాలకు చెందిన శిక్షణా కార్యక్రమాల వివరాలు ఉంటాయి.ఆయా ప్రదేశాలలో జరుగు శిక్షణా కార్యక్రమములకు తప్పనిసరిగా హాజరు అయి ఈ సదవకాశమును సద్వినియోగం చేసుకొనవలెనసినదిగా కోరడమైనదని ఎన్.ఎస్. కృపావరం,కార్యనిర్వాహక సంచాలకులు, మైనారిటీ కార్పొరేషన్ వారుతెలియజేశారు.

**ఈశిక్షణా కార్యక్రమములకు సంబంధించిన ఇతర వివరములకు :** www.seedap.ap.gov.in అనువెబ్ సైటు ను సంప్రదించవచ్చున్నారు.జాబ్ మేళాల గురించి సమాచారానికి జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారిని గాని లేదా జిల్లా ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, ఏ.పి. స్టేట్ మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ వారిని స్వయముగా గాని లేదా మొబైలు నెం.08812-242463 కు కాల్ చేసి సంప్రదించ వచ్చున్నారు.

## కార్పెట్ తయారీ కేంద్రాన్ని సందర్శించిన

# సెయింట్ థెరిస్సా విద్యార్థులు





ఏలూరు,మేజర్‌న్యూస్: మీ వ్యాపారాన్ని సృష్టించండి,మీ వ్యాపారాన్ని ప్రారంభించండి" అనే అంశంపై వ్యవస్థాపక అభివృద్ధి శిక్షణలో సెయింట్ థెరిస్సా విద్యార్థులు పాల్గొన్నారు. దీనిని ప్రభుత్వంలోని నైపుణ్య అభివృద్ధి,శిక్షణలో విభాగం నిర్వహించింది. దీనిలో భాగంగా గురువారం విద్యార్థులు కార్పెట్ తయారీ సంఘానికి వెళ్లారు. వారు ప్రధానంగా ఉత్పత్తి, ప్రచారం,జ్యాత్ను నియంత్రించడంపై దృష్టి సారించారు.కార్పెట్ నేయడం అనేది సాంప్రదాయ చేతితో తయారు చేసిన చేతిపనులు, ఇందులో ఉన్ని ,పత్తి వంటి సహజ పదార్థాల వాడకం, పత్తి నాటింగ్ పద్ధతులు ఉంటాయి.15 నుండి 20 సంవత్సరాలుగా ఈ వృత్తిలో ఉన్న నైపుణ్యం కలిగిన కార్మికులు, క్లిష్టమైన డిజైన్లను రూపొందించడానికి గ్రాఫ్ నమూనాలను అనుసరిస్తారు. ఈ పరిశ్రమ అధిక-నాణ్యత కార్పెట్లను ఉత్పత్తి చేయడానికి సహజ పదార్థాలపై ఆధారపడుతుంది. కార్పెట్ పొందడానికి అయ్యే ఖర్చు చదరపు అడుగుకు సుమారు 300. కార్మికులు రోజుకు 8 గంటలు, ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు పనిచేస్తారు. కస్టమర్ అవసరాలకు అనుగుణంగా ఏదైనా రకం, మోడల్ లేదా డిజైన్ను అనుకూలీకరించ వచ్చు. అదనంగా, ఉత్పత్తి పూర్తయిన తర్వాత శుభ్రపరిచే ఖర్చు చాలా తక్కువగా ఉంటుంది. ఒక కార్పెట్ కోసం, కార్మికులకు 1200 చెల్లిస్తారు. ఇది పూర్తి చేయడానికి దాదాపు 10 రోజులు పడుతుంది. ఈ సందర్శన వస్త్ర పరిశ్రమలో సైద్ధాంతిక జ్ఞానం,వాస్తవ ప్రపంచ వ్యాపార పద్ధతుల మధ్య అంతరాన్ని తగ్గించడం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ అనుభవం వ్యవస్థాపకత, సరఫరా గొలుసు నిర్వహణ మరియు కార్యాచరణ సామర్థ్యంపై వారి జ్ఞానాన్ని సుసంపన్నం చేసింది, ఇది చాలా ప్రయోజనకరమైన అభ్యాస అవకాశంగా మారింది.

## డేటా ఎంట్రీ ఆపరేటర్ కోర్సుకు శిక్షణ

ఏలూరు,మేజర్ న్యూస్ : రాష్ట్రంలోని నిరుద్యోగ యువతీ యువకులకు నైపుణ్యాలను అభివృద్ధిచేసి మెరుగైన అవకాశాలను కల్పించేందుకు రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ స్కిల్ హబ్ ద్వారా ప్రభుత్వ ఐ.టీ.ఐ కళాశాల, సత్రంపాడు నందు డొమెస్టిక్ డేటా ఎంట్రీ ఆపరేటర్ కోర్సుకు గానూ స్వల్పకాలిక శిక్షణ ఇచ్చి అనంతరం ఉపాధి కల్పించేలా కార్యాచరణ రూపొందించినట్లు గవర్నమెంట్ ఐ. టీ. ఐ ప్రిన్సిపాల్ పి.రజిత గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో భాగంగా అర్హత,ఆసక్తి వున్న అభ్యర్థులు నుండి అప్లికేషన్స్ స్వీకరించబడతాయన్నారు. శిక్షణ అనంతరం ఉపాధి కల్పించేందుకు కొన్ని పరిశ్రమల యాజమాన్యాలతో ఐ.టీ.ఐ కాలేజ్ ఒప్పందం చేసుకోవటం జరిగిందన్నారు. 10వ తరగతి, ఇంటర్మీడియట్, డిగ్రీ,ఐ.టీ.ఐ పూర్తి చేసి ఖాళీగా వున్న అభ్యర్థులు అర్హులు. వయసు 15 - 30 సంవత్సరాలు లోపు వుండాలన్నారు. ఇతర వివరాలకు - ఫోన్ నెంబర్ 8978524022 ను సంప్రదించవచ్చున్నారు.

## రైలు ఢీకొని వ్యక్తి మృతి



ఏలూరు,మేజర్ న్యూస్ : ఏలూరు రైల్వే పోలీస్ స్టేషన్ పరిధిలో నూజివీడు రైల్వే స్టేషన్ దగ్గర్లో గల రామిలేరు రైల్వే వంతెన వద్ద బూరుగు కిషోర్ అనే వ్యక్తి పట్టాలు దాటుచుండగా రైలు ఢీకొని మృతి చెందాడు. పోతిరెడ్డి పల్లి గ్రామం, నూజివీడు మండలంకు చెందిన వ్యక్తి టిఆర్ నెం.22876 ఉదయ్ ఎక్స్ప్రెస్ రైలు ఢీకొని మృతి చెందగా రైల్వే ఎస్.ఐ.సైమన్ కేసు నమోదు చేసి ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రి యందు పోస్టుమార్టం అనంతరం మృత దేహాన్ని మృతుని రక్త బంధువులుకు అప్పగించారు.

## గ్రేడింగ్ అనంతరం కోకో గింజల కొనుగోలు



ఏలూరు,మేజర్ న్యూస్: జిల్లా ఉద్యాన అధికారి, ఏలూరు వారి కార్యాలయంలో రైతు సంఘం ప్రతినిధులు,కోకో సాగుదారుల,కోకో కొనుగోలు చేసే వివిధ కంపెనీ ప్రతినిధులతో ఆఫ్ సీజన్ లో పండించిన కోకో గింజలు కొనుగోలు గురించి గురువారం ముఖాముఖి చర్చలు జరిగాయని జిల్లా ఉద్యాన అధికారి, డా.యస్.రామ్మోహన్ తెలిపారు. జిల్లాల్లో సుమారు 800 నుంచి 1000 టన్నుల వరకు పాత కోకో గింజలు రైతుల వద్ద ఉండిపోయాయని వాటిని కోకో కొనుగోలు చేసే కంపెనీలు కొనుగోలు చేయడం లేదని రైతు సంఘ ప్రతినిధులు వాపోయారు. విషయాన్నీ కోకో గింజలు కొనుగోలు చేసే కంపెని ప్రతినిధులతో చర్చించినపుడు ప్రస్తుతం ఉన్న పాత కోకో గింజలలో పాడైపోయిన, తాలు గింజలు ఎక్కువగా ఉన్నాయని వాటిని గ్రేడింగ్ చేసి శుభ్రపరచిన తరువాత కొనుగోలు చేస్తామని తెలియచేయడం జరిగిందన్నారు. ఆఫ్ సీజనులో పాత కోకో గింజలు నిల్వ చేసిన రైతులు కొత్త గింజలతో (ఈ సీజన్వి) కలపకూడదని తెలిపారు. ఆ విధంగా కలపడం వలన వివిధ కంపెని వారు కొనుగోలుచేయడం లేదు కనుక గ్రేడింగ్ చేసిన ఈ సీజనులో వచ్చిన (జనవరి నుండి ) కోకో గింజలను ప్రస్తుత ధరలను అనుసరించి రూ. 600 చొప్పున అందరు కోకో కంపెని ప్రతినిధులు కొనుగోలు చేస్తున్నారన్నారు. పాత కోకో గింజలు,క్రొత్త గింజలను వేరువేరుగా భద్రపరచుకోవాలని రైతులకు సలహాలు ఇవ్వడం జరిగిందన్నారు. ఈ విధంగా చేసిన పిమ్మట కోకో కంపెని ప్రతినిధులు కొనుగోలు చేయుటకు సిద్ధముగా ఉన్నారని ఆయన తెలిపారు.

# ఫైలేరియా వ్యాధి పట్ల అప్రమత్తంగా వుండాలి

**– ప్రజాలకు డాక్టర్ ఫణీంద్ర బాబు సూచన**



**టి.నరసాపురం,మేజర్ న్యూస్ :** ప్రజలు ఫైలేరియా వ్యాధి పట్ల అప్రమత్తంగా వుండాలని వైద్యాధికారి డాక్టర్ ఆర్.ఫణీంద్ర బాబు సూచించారు. జాతీయ ఫైలేరియా (బోదకాలు) వ్యాధి కార్యక్రమంలో భాగంగా టి.నరసాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని నాలుగు సచివాలయాలలో గల ఐదు ఫైలేరియా కేసులకు మందులు గురువారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫైలేరియా(బోదకాలు)వ్యాధి క్యూలెక్స్ దోమ కుట్టడం వలన వ్యాప్తి చెందుతుందని ఆయన తెలిపారు. క్యూలెక్స్ దోమ ఇంటి పరిసరాల్లోని మురుగు నీటిలో నిల్వ వుంటుందని ఆయన తెలిపారు. రాత్రి వేళల్లో మనిషి నిద్రపోయిన తరువాత క్యూలెక్స్ దోమ కుడుతుందని ఆయన తెలిపారు. క్యూలెక్స్ దోమ కుడితే తరచూ జ్వరం రావడం, గజ్జల్లో బిళ్ళ కట్టడం వంటి లక్షణాలు కనిపిస్తాయని వెంటనే సమీప ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని డాక్టర్ ని సంప్రదించి రక్త పరీక్షలు చేయించుకోవాలని ఆయన తెలిపారు. ఫైలేరియా వ్యాధి కాలు, చెయ్యి మొదలైన భాగాల్లో వస్తుందని ఆయన చెప్పారు. వ్యాధి తీవ్రత పెరగకుండా రోజుకు మూడు మాత్రలు చొప్పున 12 రోజుల కోర్స్ ఆరు నెలలు పాటువాడాలని ఆయన తెలిపారు.ఈ మాత్రలతో పాటు రెండు ఆల్బెండాజోల్ మాత్రలు వేసుకోవాలి అన్నారు. ఈ కార్యక్రమంలో చింతలపూడి సబ్ యూనిట్ అధికారి ప్రసాద్, హెల్త్ సూపర్ వైజర్లు పి మావుళ్ళమ్మ,ఎం డి ఎ ఎస్ బేగ్, ఎఎన్ఎంలు, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి : ఎమ్మెల్యే బడేటి



**ఏలూరు,మేజర్ న్యూస్ :** ఇచ్చిన హామీలన్నింటితో పాటూ ప్రజా సమస్యల పరిష్కారంపై కూడా ప్రత్యేక దృష్టిసారించినట్లు ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి వెల్లడించారు. ఆయన క్యాంపు కార్యాలయంలో గురువారం ప్రజా వినతులు స్వీకరించారు. వారి సమస్యలను క్షుణ్ణంగా తెలుసుకుని వారికి భరోసా కల్పించారు. అండగా ఉంటానని ధైర్యం చెప్పారు. ఆయా సమస్యలను పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఈ సందర్భంగా ఆయన ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బడేటి చంటి మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు చేపట్టినట్లు పేర్కొన్నారు. ప్రజలు తమ సమస్యలను నేరుగా తన దృష్టికి తీసుకురావచ్చునని ఆయన భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నగరాధ్యక్షులు పెద్దిబోయిన శివప్రసాద్, టిడిపి నాయకులు త్రిపర్ణ రాజేష్, జుంజు మోజెస్ తదితరులు పాల్గొన్నారు.

## 'ఛలో పిఠాపురం' పోస్టర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే బాలరాజు



**జీలుగుమిల్లి ,మేజర్ న్యూస్ :** జనసేన పార్టీ 12వ ఆవిర్భావ దినోత్సవ మహాసభను విజయవంతం చేయాలని నాయకులు కార్యకర్తలకు ఎమ్మెల్యే చిర్రి బాలరాజు సూచిం చారు. గురువారం బర్రింకలపాడు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఛలో పిఠాపురం పోస్టర్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిఠాపురంలో 14వ తేదీ శుక్రవారం జరిగే జనసేన పార్టీ ఆవిర్భావ కార్యక్రమానికి జయకేతనం నామకరణం చేసినట్లు తెలిపారు. జనసేన పార్టీ బలోపేతానికి నాయకులు ,కార్యకర్తలు కృషి చేయాలని అన్నారు. పోలవరం నియోజకవర్గం నుండి భారీ ఎత్తున నాయకులు, కార్యకర్తలు తరలివచ్చి ఆవిర్భావ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు .ఈ కార్యక్రమంలో మండల జనసేన పార్టీ అధ్యక్షులు పసుపులేటి రాము,నాయకులు కృష్ణ ,వెంకటకృష్ణ, దుర్గారావు, నాని, సాంబ పాల్గొన్నారు.

## నిర్వాసితులను పునరావాస కాలనీలకు తరలించాలి

**– పోలవరం ప్రాజెక్టు పరిశీలన అధికారి అభిషేక్ వెల్లడి**



**బుట్టాయిగూడెం,మేజర్ న్యూస్:** రానున్న వర్షాకాలంలో వరదలు సంభవించే లోగా నిర్వాసితులను పునరావాస కాలనీలకు తరలించాలని పోలవరం ప్రాజెక్టు పరిశీలన అధికారి అభిషేక్ అధికారులను ఆదేశించారు. మండలం లోని కోట రామచంద్రపురం ఐటీడీఏ కార్యాలయం వద్ద ఆర్ అండ్ ఆర్ అధికారులు, ట్రైబల్ వెల్ఫేర్,హౌసింగ్ అధికారులు,పంచాయతీరాజ్ శాఖ అధికారులు, ఏజెన్సీ మండలాల తహసిల్దార్లతో గురువారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అభిషేక్ మాట్లాడుతూ జూన్ నాటికి ముంపు గ్రామాలలోని నిర్వాసితులకు పునరావాసం కల్పించేందుకు ముందస్తు చర్యలు చేపట్టాలని ఆయా శాఖ అధికారులను ఆయన ఆదేశించారు. ప్రభుత్వం నిర్ణయించిన నిర్దేశిత గడువులోగా పోలవరం ప్రాజెక్టు భూసేకరణ,ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ సక్రమంగా అందించేలా అధికారులు కృషి చేయాలని ఆయన కోరారు. పోలవరం ప్రాజెక్టుకు సంబంధించి కుక్కునూరు, వేలేరుపాడు మండలాలలో ముంపుకు గురయ్యే 15 గ్రామాలకు ఆర్ అండర్ ప్యాకేజీ మార్చి 20వ తేదీలోగా సమర్పించాలని ఐటీడీఏ పిఓ శ్రీరాములు నాయక్‌ని ఆదేశించారు.

## దొంగతనం కేసులో ముద్దాయి అరెస్టు : డీఎస్పీ శ్రీ వేద



**నర్సాపురం, మేజర్ న్యూస్ :** స్థానికస్టీమర్ రోడ్డు మూడవ వార్డులో ఎర్రా ప్రగడ వెంకటరత్నం కి చెందినతాళం వేసిన ఇంటిలో దొంగతనం జరిగింది. ఐదు కేజీల వెండి దొంగలించబడిందని టౌన్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. రంగంలోకి దిగిన పోలీసులు సిసి కెమెరాలు సహాయంతో దొంగను పట్టుకున్నారు. జిల్లా ఎస్పీ ఆదాం నయీమ్ అజ్మీ ఆదేశాలతో ఏఎస్‌పి భీమారావు ఆధ్వర్యంలో డి.ఎస్.పి డాక్టర్ జి.శ్రీవేద పర్యవేక్షణలో పట్టణ సీఐ యాదగిరి,సబ్ ఇన్స్పెక్టర్లు సిహెచ్ జయలక్ష్మి,ఎస్ఎన్ ముత్యాలరావు కేసు సేదించడం లో కీలక పాత్ర పోషించారు. ఈ విషయాలను డీఎస్పీ గురువారం విలేకరులకు వివరించారు. దొంగలించిన సొత్తును స్వాధీనం చేసుకుని ముద్దాయిని అరెస్టు చేసినట్లు, మిగిలిన వారి కోసం గాలిస్తున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా డిఎస్పి డాక్టర్ జి శ్రీవేద మాట్లాడుతూ పట్టణ పరిసర ప్రాంతాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని , ఎవరైనా బంధువుల ఇంటికి వెళితే ఆ విషయాన్ని పోలీసులకు తెలియజేస్తే పహారా ఏర్పాటు చేస్తామని డీఎస్పీ తెలిపారు.

## వీరవాసరం కళాపరిషత్ ఆధ్వర్యంలో అఖిల భారత స్థాయి నాటక పోటీలు



**వీరవాసరం,మేజర్‌న్యూస్ :**వీరవాసరం కళాపరిషత్ సేవాసంఘం ఆధ్వర్యంలో అఖిల భార త స్థాయి నాటక పోటీల 11వ వార్షికోత్సవం ఈ నెల 24 నుండి 27 వరకు నిర్వహించబడుతోంది. ఈ విషయాన్ని కళాపరిషత్ అధ్యక్షులు గుండా రామకృష్ణ, ఉపాధ్యక్షుడు ఆకుల లీలా కృష్ణమూర్తి వీరవాసరంలో విలేకరుల సమావేశంలో ప్రకటించారు.24వ తేదీన ప్రారంభమయ్యే ఈ నాటక పోటీలకు ముఖ్య అతిథులుగా కేంద్ర సహాయ మంత్రి భూపతి రాజు శ్రీనివాస్ వర్మ, రాష్ట్ర పర్యాటక, సినిమా, ఫోటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్, భారీ నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, స్థానిక శాసనసభ్యులు పులపర్తి రామాంజనేయులు హాజరుకానున్నారు.నాలుగు రోజుల పాటు నిర్వహించబడే ఈ పోటీలలో ఎనిమిది నాటకాలు ప్రదర్శించబడతాయి. నాటక రంగంలో విశిష్ట సేవలందించిన పలువురిని సన్మానించనున్నారు. ఈ కార్యక్రమం స్వర్గీయ గుండా లక్ష్మీ రత్నావతి కళావేదిక, చిలకమర్తి కళాప్రాంగణం, వీరవాసరం లో నిర్వహించబడుతుం దని వివరించారు

## విద్యుత్ స్తంభాన్ని ఢీకొన్న ప్రవేటు ట్రావెల్ బస్సు

**– ప్రయాణికులంతా సురక్షితం – అధ్వాన్నంగా తయారైన రోడ్డు**



**కుక్కునూరు,మేజర్ న్యూస్ :** కుక్కునూరు – బూర్గంపాడు రోడ్డు నిర్మాణ పనులు నిలిచిపోవడంతో తరుచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. నాలుగు నెలలుగా పనులు చేపట్టకపోవడంతో వాహనాలు బోల్తా పడుతున్నాయి. కుక్కునూరు మండలంలోని పాలవాగు సమీపంలో గురువారం ఉదయం ఓ ప్రవేటు ట్రావెల్ బస్సు అదుపు తప్పి రోడ్డు పక్కన ఉన్న విద్యుత్ స్తంభాన్ని ఢీకొట్టింది.ఈ ప్రమాదంలో బస్సు ముందు భాగం దెబ్బతిన్నది. ప్రమాదం జరిగిన సమయంలో బస్సులో సుమారు 40 మంది ప్రయాణికులు ఉన్నారు. ప్రయాణికులు ప్రమాదం నుంచి త్రుటిలో తప్పించుకున్నారు. ఘటనలో ప్రయాణికులంతా ప్రమాదం నుంచి క్షేమంగా బయటపడ్డారు. రోడ్డు నిర్మాణ పనులు నిలిచిపోవడంతో రోడ్డుపై రాళ్లు తేలి వాహనాలు అదుపుతప్పి ప్రమాదాలు జరుగుతున్నాయి. ఇప్పటికైనా కాంట్రాక్టర్,అధికారులు దృష్టి సారించి తక్షణమే రోడ్డు నిర్మాణ పనులు చేపట్టాలని ప్రజలు, వాహనదారులు కోరుతున్నారు.

# 15 నుండి 21 వరకు జాతీయ సీనియర్ టెన్నిస్ టోర్నమెంట్






**భీమవరం,మేజర్‌న్యూస్ :** భీమవరం కాస్మోపాలిటన్ క్లబ్ ఆధ్వర్యంలో, ఆల్ ఇండియా సీనియర్ టెన్నిస్ అసోసియేషన్ అనుమతితో, సీనియర్ టెన్నిస్ క్రీడాకారుల సంఘం, ఆంధ్ర ప్రదేశ్ సహకారంతో ఆల్ ఇండియా సీనియర్ ర్యాంకింగ్ టెన్నిస్ పోటీలు నిర్వహించబడతాయి. ఈ పోటీలు మార్చి 15నుండి 21,2025 వరక నిర్వహించబడతాయి. 35,45,55,65,70 వయస్సు గల పురుషుల విభాగాల్లో పోటీలు నిర్వహించబడతాయి. అదనంగా, 75o వయస్సు కేటగిరీలో డబుల్స్ పోటీలు మాత్రమే నిర్వహించబడతాయి.

భీమవరం లోని టౌన్ హాల్, డి.ఎన్.ఆర్. కళాశాల, ఎస్.ఆర్.కె.ఆర్. ఇంజినీరింగ్ కళాశాల టెన్నిస్ కోర్టుల్లో ఈ పోటీలు జరుగుతాయి.ఈ టోర్నమెంట్‌కు వెర్టెక్స్ హోమ్స్ ప్రైవేట్ లిమిటెడ్ (హైదరాబాద్) ప్రధాన స్పాన్సర్‌గా వ్యవహరిస్తోంది. వెర్టెక్స్ హోమ్స్ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ వి.వేంకట రాయ వర్మ ,క్లబ్ సభ్యుల ఆర్థికసహకారంతో ఈ టోర్నమెంట్ నిర్వహించబడు తోంది. క్లబ్ అధ్యక్షుడు అల్లూరి పద్మరాజు, ఉపాధ్యక్షుడుఎం. సుబ్బరాజు, కార్యదర్శులు పెన్మత్స వెంకట రామరాజు,వి.వి.ఎస్. సుబ్రహ్మణ్య వర్మ పర్యవేక్షణలో, ఎ.పి.ఎస్.టి.పి.ఎ కార్యదర్శి ఎ.రాంబాబు (హైదరాబాద్), టోర్నమెంట్ డైరెక్టర్ యు.ఆర్.పి.ఆర్. వర్మ సహకారంతో ఈపోటీలు నిర్వహించబడతాయి. అర్హతపోటీలు ఈనెల15,16తేదీల్లో నిర్వహించ బడతాయి. ప్రధాన పోటీలు ఈనెల 17 నుండి 21 వరకు జరుగుతాయి.

# 15న తణుకులో స్వర్ణాంధ్ర - స్వచ్ఛ దివస్ కార్యక్రమం

## – పాల్గొనున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు



**భీమవరం,మేజర్‌న్యూస్ :** ప్రభుత్వం ప్రతి నెలా మూడో శనివారంను 'స్వచ్ఛ ఆంధ్ర' దినోత్సవంగా ప్రకటించి ప్రతి నెల ఒక్కొక్క జిల్లాను ఎంపిక చేసి రాష్ట్ర ముఖ్యమంత్రి పాల్గొనడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. దీనిలో భాగంగా ఈ నెల 15న తణుకు పట్టణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి పాల్గొననున్నట్లు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా పారిశుద్ధ్యం, పరిశుభ్రతను పెంపొందించేందుకు 'స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛఆంధ్ర' ప్రోగ్రాం కోసం కార్యాచరణ మార్గదర్శకాలు విడుదలచేసి ప్రతినెల నిర్వహించడం జరుగుతుందన్నారు. స్వచ్ఛ ఆంధ్ర సూచికల ఆధారంగా పారిశుద్ధ్య చర్యలను సమర్థవంతంగా అమలు చేయడం, పర్యవేక్షించడం లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు వెళ్తోందన్నారు. స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని బహుళ శాఖల సమన్వయంతో అమలు చేయాలని ప్రభుత్వం ఆదేశించడం జరిగిందన్నారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్,పంచాయతీరాజ్,అటవీ, పర్యావరణ, విద్యా, ఆరోగ్య,రవాణా, సంక్షేమ శాఖలు సహా కీలక ప్రభుత్వ విభాగాలు భాగస్వాములుగా చేపట్టడం జరిగిందన్నారు. స్వచ్ఛఆంధ్ర దినోత్సవం కిందపట్టణాలు, గ్రామాలు, పారిశ్రామిక, వాణిజ్య ప్రాంతాలు, ఆసుపత్రులు, విద్యాసంస్థలు, సంక్షేమ హాస్టళ్ళు, అంగన్వాడీలు,మార్కెట్లు, రైలు,బస్ స్టేషన్లు, జాతీయ రహదారులు, టెక్స్టైల్, ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలు, పర్యాటక, ఆధ్యాత్మిక కేంద్రాల్లో పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టడం జరుగుచున్నదన్నారు. ఇందులో భాగంగా జిల్లాల నోడల్ అధికారిగా సిపిఓ వ్యవహరిస్తారన్నారు. ఈనెల స్వచ్ఛఆంధ్ర కార్యక్రమా న్ని పశ్చిమ గోదావరి జిల్లా, తణుకు పట్టణంలో 'సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధం–పునర్వినియోగ వస్తువులను ప్రోత్సహించండి' అనే థీమ్‌తో నిర్వహించడం జరగనున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు.

# అసంపూర్తి గృహ నిర్మాణాల పూర్తికి చర్యలు : జిల్లా కలెక్టర్



ఏలూరు,మేజర్ న్యూస్ : మండలాల్లో ప్రభుత్వం నిర్మిస్తున్న గృహ నిర్మాణాల్లో అసంపూర్తి గృహ నిర్మాణాల పూర్తికి ప్రభుత్వం చర్యలు చేపట్టిందని జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి అన్నారు.స్థానిక కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి గురువారం సబ్ కలెక్టర్లు,రెవిన్యూ అధికారులతో గృహ నిర్మాణ అంశంపై కలెక్టర్ టేలి కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పిఎంఏవై 1.0 కింద ఇల్లు మంజూరై వివిధ దశల్లో నిర్మాణాల్లో ఉన్న బీసి, ఎస్సి, ఎస్టీలకు యూనిట్ విలువకు అదనంగా ఆర్థిక సహాయం అందిస్తుందన్న సంగతిని లబ్దిదారులకు వివరించి, త్వరితగతిన పూర్తిచేసుకునేలా అవగాహన కల్పించాలన్నారు. జిల్లాలో దాదాపు 49,436 వేల మంది బీసీ, ఎస్సీ, ఎస్టీల గృహాలు వివిధ దశలలో నిర్మాణాలు అసంపూర్తిగా ఉన్నాయన్నారు. బి.సి.లు 27,150, ఎస్సీలు 18,452, ఎస్టీలు 3,293, పివిటిజిలు(ఆదివాసి గిరిజనులు) 541 మంది, లబ్ధిదారులు ఉన్నట్లు గుర్తించడం జరిగిందన్నారు. గృహనిర్మాణం పూర్తికి యూనిట్ విలువ రూ.1.80 లక్షలకు అదనంగా ఎస్సీలు,బీసీలు అందరికీ రూ.50 వేలు, ఎస్టీలకు రూ.75 వేలు,పివిటిజి(ఆదివాసి గిరిజనులకు) లక్ష రూపాయల చొప్పున ఆర్థిక సహాయాన్ని రాష్ట్ర ప్రభుత్వం అదనంగా అందిస్తుందని తెలిపారు. అయితే వీటి నిర్మాణాలను ఏప్రిల్ 2025 లోగా నిర్మాణాలు పూర్తి చేసుకోవాలన్నారు. నిర్మాణం పూర్తి చేసుకొనే దశల వారీగా అదనపు మొత్తాన్ని లబ్ధిదారుల ఖాతాకు నేరుగా జమ చేస్తారన్నారు. ఈ మేరకు లబ్ధిదారులు ఇల్లు పూర్తి చేసుకోవడానికి తక్షణమే అవసరమైన చర్యలు తీసుకోవాలని హౌసింగ్ పీడీ జి.సత్యనారాయణను కలెక్టర్ ఆదేశించారు. అలాగే గృహ నిర్మాణ సిబ్బంది, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, వార్డు ఎమెనిటిస్, ఎంపిడివోలు, మున్సిపల్ కమీషనర్లు ఈ విషయాన్ని విస్తృతంగా ప్రచారం చేసి లబ్దిదారులు త్వరితగతిన ఇండ్ల నిర్మాణం పూర్తి చేసుకునేలా సమన్వయంతో కృషి చేయాలన్నారు.సమావేశంలో నూజివీడు సబ్ కలెక్టర్,ఆర్డీవోలు,జిల్లా రెవిన్యూ అధికారి వి.విశ్వేశ్వరరావు,హౌసింగ్ పిడి సత్యనారాయణ,మండల తహశీల్దారు,హౌసింగ్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మే నెలాఖరుకు గృహ ప్రవేశాలు సిద్ధం చేయాలి



**భీమవరం,మేజర్‌న్యూస్ :** మే 31 నాటికి 6,319 గృహ నిర్మాణాలను పూర్తి చేసి గృహప్రవేశాలకు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి గృహ నిర్మాణ శాఖ అధికారులను ఆదేశించారు.గురువారం కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి గృహ నిర్మాణ శాఖ అధికారులతో గూగుల్ మీట్ ద్వారా గృహ నిర్మాణాలపై సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మే 31 నాటికి 9,107 గృహ నిర్మాణాలను పూర్తి చేయవలసి ఉండగా నేటికీ 2,788 ఇళ్లను పూర్తి చేయడం జరిగిందని, ఇంకనూ 6,319 గృహములు పూర్తి చేయవలసి ఉందన్నారు. ఎస్సీ, ఎస్టి, బిసి లబ్ధిదారులకు అదనపు ఆర్థిక సహాయాన్ని విడుదల చేయడానికి ప్రభుత్వం మార్గదర్శకాలను జారీ చేయడం జరిగిందన్నారు. పీఎంఏవై అర్బన్ బిఎల్సీ 1.0 క్రింద 2016–17, 2023–24లలో, సీఎం ఏవై గ్రామీణ్ –1.0 క్రింద 2016–17 టు 2021–22 వరకు, పిఎం జన్మాన్ క్రింద 2023–25 వరకు పథకాలు కింద గృహాలు మంజూరు చేయబడిన ఎస్.సి, బి.సి వర్గాలకు 50వేలు, ఎస్టి లకు రూ.75 వేలు చొప్పున అదనపు ఆర్థిక సహాయం అందించడానికి ప్రభుత్వము నుండి ఉత్తర్వులు జారీ చేయడం జరిగిందన్నారు.

జిల్లాలో ఎస్సీ లబ్ధిదారులు 5,593, ఎస్టి లబ్ధిదారులు 385, బీసీ లబ్ధిదారులు 11,362 కలిపి మొత్తం 18,340 మంది ఉన్నారని వీరికి అదనపు ప్రయోజనం రూ.92.66 కోట్ల లబ్ది చేకూరనున్నదని తెలిపారు డిసెంబర్ 10, 2024 నాటికి పూర్తి బిల్లు జనరేట్ చేయబడనివారికి కూడా ఈ అదనపు ఆర్థిక సహాయం వర్తిస్తుందనీ స్పష్టం చేశారు. ప్రతి ఇంజినీరింగ్ అసిస్టెంట్, వార్డ్ ఎమినిటీస్ సెక్రటరీ ప్రతిరోజూ 50 మంది లబ్దిదారులకు అవగాహన కల్పించి, మొబైల్ యాప్ నందు లబ్దిదారుని ఫోటోను అప్లోడ్ చేయాలని ఆదేశించారు.గూగుల్ మీట్ నందు జిల్లా గృహ నిర్మాణ శాఖ అధికారి జి.పిచ్చయ్య, జిల్లాలోని హౌసింగ్ ఈఈలు, డిఇలు, తదితరులు పాల్గొన్నారు.

# 17 నుండి ఒంటి పూట బడులు

**ఏలూరు,మేజర్‌న్యూస్:** జిల్లా విద్యాశాఖ ఇన్స్పెక్టింగ్ అధికారి (డివైఇఓ/ఎంఇఓ)లకు.అకడమిక్ ఇయర్ 2024–25లో ఉన్నతాధికారుల ఉత్తర్వుల మేరకు ఈ నెల 17వ తేదీ సోమవారం నుండి జిల్లాలో అన్ని మేనేజ్మెంట్ పాఠశాలలకు ఒంటి పూట బడులు ప్రకటించడమైనది. కనుక ఈ విషయం మీ పరిధిలో అన్ని మేనేజ్మెంట్ పాఠశాలలకు తెలియచేయవల్సినదిగా ఆదేశించడమైనది. ఈ ఆదేశాలు ఎవరైనా ధిక్కరించిన ఎడల వారిపై శాఖా పరమైన చర్యలు తీసుకోబడునని జిల్లా విద్యాశాఖ అధికారి తెలిపారు.

# విద్యుత్ స్థంభాన్ని ఢీ కొట్టిన కారు



**జంగారెడ్డిగూడెం,మేజర్‌న్యూస్:** జంగారెడ్డిగూడెం బుట్టాయగూడెం రోడ్డులో విద్యుత్ స్థంభాన్ని ఢీ కొట్టిన కారు. ఘటనలో విరిగిపోయిన విద్యుత్ స్థంభం. స్థంభం పడిపోవడంతో విద్యుత్ సరఫరాకు అంతరాయం. స్థంభంపై ఉన్న పలు ఇంటర్ నెట్ వైర్లు,పలు వార్త సంస్థలకు చెందిన వైర్లు ధ్వంసం. పునరుద్ధరణ చర్యలు చేపట్టిన సిబ్బంది.

# విలువలతో కూడిన కవిత్వాన్ని అందించిన కవయిత్రి మొల్ల



**భీమవరం,మేజర్ న్యూస్ :** విలువలతో కూడిన కవిత్వాన్ని సమాజానికి అందించడంలో కవయిత్రి మొల్ల ప్రత్యేకమని జిల్లా రెవెన్యూ అధికారి మొగిలి వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం కవయిత్రి మొల్ల జయంతి సందర్భంగా స్థానిక కలెక్టరేట్లోని వశిష్ట సమావేశ మందిరంలో కవయిత్రి మొల్ల చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. రామాయణాన్ని వివిధ భాషల్లో ఎందరో రచించారని, వాల్మీకి మహర్షి రచించిన రామాయణాన్ని మొల్లమాంబ తనదైన శైలిలో సామాన్యులకు సైతం అర్థమయ్యే రీతిలో తెలుగు భాషలో రచించడం గర్వించదగ్గ విషయమన్నారు. కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి జి.గణపతిరావు, సంబంధిత అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కవయిత్రి మొల్లమాంబ జయంతి

## – చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన కలెక్టర్ కె.వెట్రిసెల్వి



**ఏలూరు,మేజర్ న్యూస్ :** కవయిత్రి మొల్ల మాంబ జీవితాన్ని ఆదర్శంగా తీసు కుని నేటి యువత విద్యార్థిని విద్యార్థులు స్ఫూర్తి పొందా లని జిల్లా కలెక్టర్ కె.వెట్ర ి సెల్వి అన్నారు. గురువారం వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో స్థానిక స్థానిక కలెక్టర్ బంగ్లా సమావేశ మందిరంలో కవయిత్రి మొల్ల జయంతిని ఘనంగా నిర్వహిఁచారు.కవయిత్రి మొల్ల చిత్రపటానికి కలెక్టర్ వెట్రిసెల్వి పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మొల్ల జయంతిని అధికారంగా నిర్వహించేందుకు ఆదేశాలు జారీ చేసి ఉందన్నారు. రామాయణాన్ని సరళమైన భాషలో అందరికీ అర్థమయ్యేలా తక్కువ వ్యవధిలో రచించిన గొప్ప కవయిత్రి అని కొనియాడారు. ఆనాటి పరిస్థితులను ఎదుర్కొని సాహసోపేతంగా రామాయణం రచించారని అన్నారు. మారుమూల ప్రాంతం నుండి నుండి వచ్చిన కవియత్రి అని ఆమె పేరుతో ప్రభుత్వం స్టాంప్ కూడా రిలీజ్ చేసిందని అన్నారు. కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి వి. విశ్వేశ్వరరావు, జిల్లా బిసి సంక్షేమ శాఖ అధికారి ఆర్.వి. నాగరాణి, బి.సికార్పోరేషన్ ఎడి ఎన్. పుష్పలత, పాల్గొన్నారు.